


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY





సంపుటి 10 | సంచిక 88 | కర్నూలు | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

## ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
## సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్21(శ్రీచక్ర) ) తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తనీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ దానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.




## రూ.లక్షకు చేరువైన పసిడి ధర.. ఆల్‌టైం రికార్డు గరిష్ఠానికి చేరిక
## అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, బలహీన డాలరే ప్రధాన కారణాలు
## మున్ముందు ధరలు మరింత పైపైకే..!
## ఏడాది చివరి నాటికి భారత్‌లో రూ.1.23 లక్షలకు చేరే చాన్స్

హైదరాబాద్ :(శ్రీచక్ర) ఇంట్లో పెళ్లి పెట్టుకున్న వారికి ముచ్చెమటలు పడుతున్నాయి. ఎందుకంటే, బయట ఎండలు.. నగల షాపుల్లో బంగారం భగ్గుమంటున్నాయి. పసిడి ధరలు సోమవారం సరికొత్త జీవితకాల రికార్డు గరిష్ఠానికి చేరాయి. 10 గ్రాముల బంగారం లకారాని (రూ.లక్ష)కి చేరువైంది. సోమవారం ఢిల్లీ మార్కెట్లో మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం మరో రూ.1,650 పెరిగి రూ.99,800కు చేరింది. అంటే, రూ.లక్ష మైలురాయికి కేవలం రూ.200 దూరంలో ఉంది. 99.5 శాతం స్వచ్ఛత లోహం రేటు కూడా రూ.1,600 పెరుగుదలతో రూ.99,300 పలికింది. పన్నులతో కలిపి లక్ష దాటింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు తులం బంగారం రూ.20,850 లేదా 26.41 శాతం పెరిగింది. కాగా, పుత్తడితోపాటు వెండి కూడా ఎగబాకుతోంది. కిలో వెండి రూ.500 పెరిగి రూ.98,500 ధర పలికింది. అంతర్జాయ మార్కెట్లో వీటి ధరలు అమాంతం పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని బులియన్ వర్గాలు వెల్లడించాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయంగానూ ఈ విలువైన లోహానికి డిమాండ్ పెంచింది. ఇంటర్నేషనల్ స్పాట్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి 3,397.18 డాలర్లకు ఎగబాకింది. గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు ధరైతే ఏకంగా 80 డాలర్లు (2.4 శాతం) పెరిగి బులియన్ చరిత్రలో తొలిసారిగా 3,400 డాలర్ల మైలురాయిని దాటేసింది. ఔన్స్ సిల్వర్ సైతం 32.85 డాలర్లకు ఎగబాకింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావడంతో పాటు డాలర్ బలహీనపడుతుండటం, ఆర్థిక మాంద్యం భయాలు ఈ విలువైన లోహాల ధరలను మరింత ఎగదోశాయి. అంతర్జాతీయ అనిశ్చితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారంలోకి ఇన్వెస్టర్లు పెట్టుబడులను పెద్ద ఎత్తున మళ్లిస్తున్నారు. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు సైతం పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటుండటం ఈ గోల్డెన్ ర్యాలీకి మరో కారణం.

పసిడి పరుగు ఎందాకా..? : వాణిజ్య యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితులు, మాంద్యం, ధరల పెరుగుదల వంటి భయాందోళనల నేపథ్యంలో బంగారం మరింత పెరగనుందని యూబీఎస్, గోల్డ్‌మన్ శాక్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీ గ్రూప్, మాక్వైరీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థలు భావిస్తున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి ఔన్స్ గోల్డ్ 4,500 డాలర్ల వరకు పెరిగే అవకాశాల్లేకపోలేవని గోల్డ్‌మన్ శాక్స్, అంతర్జాతీయ ఆర్థిక సలహాల సంస్థ డెవేర్ గ్రూప్ అంచనా వేశాయి. అంటే, దేశీయంగా తులం బంగారం రూ.1.23 లక్షలకు చేరే అవకాశం ఉందన్నమాట. అయితే, దీర్ఘకాలికంగా గోల్డ్ బుల్లి?షగానే కన్పిస్తున్నప్పటికీ స్వల్ప, మధ్యకాలికంగా భారీ దిద్దుబాటుకు లోనుకావచ్చన్న అంచనాలూ ఉన్నాయి. వినియోగ డిమాండ్‌తో సంబంధం లేకుండా బంగారం ధర ఈ ఏడాదిలో అతివేగంగా పెరుగుతూ వచ్చిందని పేస్ 360 చీఫ్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ అమిత్ గోయల్ అన్నారు. వచ్చే 6-10 నెలల్లో ఔన్స్ గోల్డ్ ధర మళ్లీ 2,500 డాలర్ల వరకు పడిపోయే అవకాశాలున్నాయని ఆయన అంచనా వేశారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ


## స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం
## ఆరు నెలల వ్యవధిలో టెండర్లు
## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు,ఏప్రిల్21 ): గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడంతో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోత ున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. సోమవారం శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యా లయ ంలో జరిగిన కార్యక్రమంలో కేం ద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్లీ మొదటి కావాలంటే అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# ఇస్రో ఖాతాలో మరో ఘనత..

## స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్..



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) భారత అంతరిక్ష పరిశోధ నా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరి క్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవం తంగా పూర్తయిందని తెలియజేయడా నికి సంతోషంగా ఉంది" అని పేర్కొం టూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ వేదికగా ఇలా ట్వీట్ చేశారు.' 'స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ అ60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. అంతరిక్షంలో తొలి సారి ఉపగ్రహాలను విజయవం తంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొ న్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు. మార్చి 13న, ఇస్రో తన ాజూజీఆవచీ మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసర ం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహి త అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవ సరం. మిషన్ ప్రయోజనాల ుభారతదేశం 2035 లో తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించాలని యోచిస్తోంది. ఈ మిషన్ విజయం దీనికి చాలా కీలకం. భారత అంతరిక్ష కేంద్రంలో ఐదు మాడ్యూళ్లు ఉంటాయి, వీటిని అంతరిక్షంలోకి తీసుకువస్తారు.

# వంశీకి మళ్లీ నిరాశే



అమరావతి, ఏప్రిల్ 21: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను వారం రోజులకు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. స్థలం ఆక్రమణ కేసులో బెయిల్ కోసం వంశీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఈకేసు విచారణను హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి విజయవాడ జిల్లా జైలులో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.కాగా.. ఇప్పటికే వల్లభనేని వంశీపై పీటీ వారెంట్లు దాఖలు చేయడంతో విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆయనపై విజయవాడలో ఎస్సీ, ఎస్టీ కేసుతో సహా ఇంకా సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులు నమోదై ఉన్నాయి. మరికొన్ని కేసుల్లో కూడా పీటీ వారెంట్ దాఖలు చేయడంతో వాటిలో రిమాండ్ విధించారు. ఈ క్రమంలో ఈరోజు స్థలం ఆక్రమణ కేసులో బెయిల్ కోసం వంశీ పిటిషన్ వేయగా.. విచారణను న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది.అలాగే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ గడువును కోర్టు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బెయిల్ ఇవ్వాలని కోర్టులో ఇటీవల వంశీ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని పోలీసులు వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో వంశీ రిమాండ్ గడువును ఈనెల 23 వరకు విజయవాడ సీఐడీ కోర్టు పొడిగిం చింది. ఈ కేసుకు సంబంధించి వంశీతో పాటు తొమ్మిది మంది నిందితులుగా ఉ న్నారు. ఈకేసులో ఇప్పటికే పలుమార్లు రిమాండ్‌ను పొడిగించిన కోర్టు.. మరోసారి కూడా రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# 10వ తరగతి పరీక్ష ఫలితాలు..

విజయవాడ, ఏప్రిల్ 21:(శ్రీచక్ర) పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మన మిత్ర), లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అఇక అభ్యర్థులు ఫలితాలను వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు "ఊతి" అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై ాూఅ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని..వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల ఖఆఈ కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఒఇంఖ మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కలిగించినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంలో 5,64,064 మంది, తెలుగు మీడియంలో 51,069 మంది పరీక్షలు రాశారు. ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు 6,49,884 మంది విద్యార్థులు ఫీజుకట్టారు. కానీ వారిలో 6,19,275 మంది పరీక్షలు రాశారు. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల మూల్యాంకనం మొత్తం 26 జిల్లాల్లో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమై.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. ఇక మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే ప్రక్రియ కూడా ముగిసింది.

# సంపాదకీయం

## టార్గెట్ సౌత్ సాధ్యమేనా

కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి, దేశవ్యాప్తంగా తిరుగులేని విజయాలు సాధిస్తున్న బలమైన భారతీయ జనతా పార్టీ కి రాజకీయంగా దక్షిణ భారతంలో ఆశించిన స్థాయిలో పట్టు చిక్కడం లేదు. దానికి ఒక దశాబ్దంగా ఈ పార్టీ వేస్తున్న ఎత్తుగడలు, చేస్తున్న ప్రయోగాలు ఫలప్రదం కావ డం లేదు. 129 లోక్‌సభ స్థానాలు ఉన్న దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో బీజేపీ 29 లోక్ సభ స్థానాలకు మించి గెలువలేక పోయింది.లోకసభ ఎన్నికల సందర్భంగా మిషన్ దక్షిణాది వ్యూహంలో భాగంగా 50కి పైగా లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే బీజేపీ ఆశలు నెరవేరక పోగా కేరళ, తమిళనాడులలో ఎన్ని ప్రయోగాలు చేసినా ఖాతానే తెరవలేదు. బలం ఉన్న కర్ణాటకలో గతం కంటే ఎనిమిది లోక్‌సభ స్థానా లు తగ్గితే, పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు లోక్‌సభ స్థానాలలో గెలువగ లిగిందిఒక్క తెలంగాణలోనే గతం కంటే రెట్టింపు సంఖ్యలో 8 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి, పరువు కాపాడు కోగలిగింది. నిధుల కేటాయింపులో మోదీ ప్రభుత్వం దక్షిణాదిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది ప్రాబల్యం దెబ్బ తీయాలని చూస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి.గత లోక్‌సభ ఎన్నికలలో సొంత బలంతో దక్షిణాదిలో ఎదగాలనే రాజకీయ వ్యూహం ఫలించలేదు. దీంతో దక్షిణాదిలో రాజకీయంగా బలపడటానికి, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలను బలహీన పరచటానికి బీజేపీ తన రాజకీయ వ్యూహాలను మార్చుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, తెలుగుదేశం పార్టీలతో చివరి నిమిషంలో, కర్ణాటకలో జేడీఎస్ తోనూ పొత్తు పెట్టుకోవటం బీజేపీకి రాజకీయంగా కలిసి వచ్చింది. కాబట్టి, దక్షణ భార తంపై రాజకీయంగా పట్టు సాధించాలన్నా, కాంగ్రెస్ దాని బలమైన మిత్రపక్షం డీఎంకేని బలహీన పరచాలన్నా 39 లోక్‌సభ స్థానా లు ఉన్న పెద్ద రాష్ట్రమైన తమిళనాడుపై పట్టు సాధించాల్సి ఉంటుంది.వ్యూహం లో భాగంగానే తన పాత మిత్రపక్షమైన అన్నా డీఎంకేతో మరొకసారి భారతీయ జనతా పార్టీ పొత్తుకి సిద్ధమైంది. ఇది రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరిచిందనే చెప్పాలి. ద్రవిడ పార్టీల సహకారం లేకుండా తమిళనాడుపై పట్టు సాధించలేమని గత లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్, వీసీకే, ఐయుఎంఎల్, వామపక్ష పార్టీల కూటమిని ఎదుర్కొని పాగా వేయాలంటే అన్నా డీఎంకేతో పొత్తు అనివార్యమని భావించారు.మేరకు అమిత్ షా తన రాజకీయ వ్యూహాలలో భాగంగా అనూహ్య నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. 2026లో తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికలలో డీఎంకేని ఓడించడం ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికలలో తమిళనాడులో పట్టు సాధించాలనేది ఆ పార్టీ వ్యూహం వలె ఉన్నది. గత లోక్‌సభ ఎన్నికలలో 8 చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని అన్నామలై లాంటి యంగ్ లీడర్‌తో పోరాటం చేసినా ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలువలేక పోయింది.లోక్‌సభలో ఐదవ అతిపెద్ద పార్టీగా ఉన్న డీఎంకేని, దక్షిణాది నుంచి కేంద్ర ప్రభుత్వం కంట్లో నలుసుగా మారిన ఎంకే స్టాలిన్‌ని దెబ్బ తీయటానికి షా రూ పొందించిన మంత్రాంగంగా పై పొత్తును భావిస్తున్నారు. జయలలిత మరణం తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొని మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తమిళనాడులో అన్నా డీఎంకేని బలమైన పార్టీగా నిలుపగలిగారు.2024 లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఒంటరిగా 23 శాతం ఓట్లను సాధించింది కనుకే అన్నా డీఎంకే, బీజేపీ జత కడితే రెండు పార్టీల బలం 41 శాతం అవుతుంది. ఈ రకంగా డీఎంకే కూటమికి బలమైన ప్రత్యర్థిగా నిలబడవచ్చన్నది షా అంచనా. పన్నీరు సెల్వం, దినకరన్ లాంటి వాళ్ళని కూడా తమవైపుకు తిప్పుకొని డీఎంకేకి గట్టి పోటీ ఇవ్వాలనేది ఆయన వ్యూహంగా కనిపిస్తుంది.మరొకవైపు సినీ హీరో విజయ్ పార్టీ టీవీకే చీల్చే ఓట్లుకూడా తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. తమిళనాడులో షా ఎత్తుగడతో డీఎంకే, కాంగ్రెస్‌లు కొంత ఆత్మరక్షణలో పడినట్లుగానే కనిపిస్తున్నది. కర్ణాటకలో జేడీ(ఎస్)తో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో, తమిళనాడులో అన్నా డీఎంకేతో ఆయా రాష్ట్రాలలో పాగా వేసి, ప్రత్యర్థి పార్టీల దూకుడుకు కళ్లెం వెయ్యడమే బీజేపీ 'ప్లాన్‌బి'గా కనిపిస్తున్నది. దక్షిణాదిలో బలం పెంచుకోవడానికి ఇక్కడి రాష్ట్రాల నుంచి బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నది ఆ పార్టీ వేస్తున్న మరొక ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోనూ తమిళనాడు నుంచి జానా కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నుంచి వెంకయ్య నాయుడు, తెలంగాణ నుంచి బంగారు లక్ష్మణ్ లాంటి వారు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా పని చేశారు.తమిళనాడు నుంచి అన్నామలై, తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి పురంధరేశ్వరి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రేసులో వినపడుతున్న పేర్లు. ఆ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేయటం ద్వారా తమది ఉత్తరాది పార్టీ మాత్రమే కాదు,దక్షిణాదికి కూడా ప్రాధాన్యం ఇస్తుందనే సంకేతం ప్రజలలోకి పంపాలనేది పార్టీ వ్యూహం అంతరార్థంగా కనిపిస్తున్నది. రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బలపడటానికి ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడానికి భారతీయ జనతా పార్టీ ఇష్టపడటం లేదు. దేశంలో ఇప్పటికే బీజేపీ 16 రాష్ట్రాలలో, దాని మిత్రపక్షాలు ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో పార్టీ కొంత బలహీన పడినట్లుగా కనిపించినా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలలోనూ దానిని నిలబెట్టుకోవచ్చు. ఇండియా కూటమిలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని సొంతం చేసుకోవడం ద్వారా మరోసారి బీజేపీ తన బలాన్ని నిరూపించుకుంది.

# త్రైమాసిక లక్ష్యాల ప్రణాళికను అమలు చేయాలి

**పంటల సాగు,సాంకేతికత, నీటి సంరక్షణ అంశాల్లో సమగ్రాభివృద్ధి తో ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలి పీపీపీ మోడ్ లో జిల్లా టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): అన్ని శాఖలు త్రైమాసిక లక్ష్యాలు, సాధన తో ప్రణాళికను రూపొందించుకుని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై త్రైమాసిక కార్యాచరణ ప్రణాళిక అమలుచేసే అంశంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలను ఏప్రిల్,మే, జూన్ మాసాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..వ్యవసాయంలో పంటల సాగు, ఆధునిక వ్యవసాయ విధానాలు, డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ టెక్నాలజీ, ఫామ్ పాండ్లు, చెక్ డ్యాం లు, ఇతర నీటి సంరక్షణ పనుల నిర్మాణం తదితర అన్ని అంశాలను ఒకే చోట అమలు చేసేలా ఒక గ్రామాన్ని గుర్తించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల్లో లోపల ఎందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిసి ఆర్ సి కార్డులను త్వరితగతిన జారీ చేయాలని, సాయిల్ టెస్టింగ్ లో సాంకేతికత అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ, పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమాలను లక్ష్యాల్లో చేర్చాలని పశు సంవర్ధక శాఖ జేడీని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను అక్టోబర్ లోపు పూర్తి అయ్యేలా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎంఐపీ పిడిని ఆదేశించారు.. బనవాసిలో టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి తదుపరి చర్యలపై రాష్ట్రస్థాయిలో ఫాలో అప్ చేయాలని ఏపీఐఐసి, చేనేత జౌళి శాఖల అధికారులను ఆదేశించారు. టెక్స్టైల్ పార్క్ లో సైట్ డెవలప్మెంట్ చేసేందుకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. దూపాడు, పాణ్యం రైల్వే లైన్ కు సంబంధించి త్వరితగతిన తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీజెడ్ ఎం ను ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించి పి ఎం సూర్య ఘర్ లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని ఎస్ ఈ ని ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఏమైనా సమస్యలు ఉన్నాయని కలెక్టర్ ఎస్ ఈ ని ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణంతో పాటు నీటి సంరక్షణ పనులు తదితర పనులను చేపట్టే విధంగా లక్ష్యాలను రూపొందించుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు. జిల్లాలో పిపిపి మోడ్లో పర్యాటక అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారి,కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఏ ఏ ప్రదేశాల్లో పర్యాటక అభివృద్ధికి వీలవుతుందో ఆ వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేపడుతున్న మరమ్మతులను టాయిలెట్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే బిసి సంక్షేమానికి సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధులు ఒక కోటి రూపాయలు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ 50 లక్షల రూపాయలతో హాస్టళ్ల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతోందని, పూర్తిగా మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించి, పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు. బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ లేని 81 గ్రామాల్లో కనెక్షన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు.. పీ ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను గుర్తించే అంశంపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సిపిఓను ఆదేశించారు.. జిల్లాలో వక్ఫ్ ప్రాపర్టీస్ పై సర్వే చేయించి, వాటి సంరక్షణకు వీలుగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్లను రూపొందించాలని డిఆర్ఓ మైనారిటీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.. మున్సిపాలిటీలలో శివారు ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు..సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు..త్రైమాసిక లక్ష్యాల ప్రణాళికను అమలు చేయాలి×పంటల సాగు,సాంకేతికత, నీటి సంరక్షణ అంశాల్లో సమగ్రాభివృద్ధి తో ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలి×పీపీపీ మోడ్ లో జిల్లా టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): అన్ని శాఖలు త్రైమాసిక లక్ష్యాలు, సాధన తో ప్రణాళికను రూపొందించుకుని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై త్రైమాసిక కార్యాచరణ ప్రణాళిక అమలుచేసే అంశంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలను ఏప్రిల్,మే, జూన్ మాసాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..వ్యవసాయంలో పంటల సాగు, ఆధునిక వ్యవసాయ విధానాలు, డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ టెక్నాలజీ, ఫామ్ పాండ్లు, చెక్ డ్యాం లు, ఇతర నీటి సంరక్షణ పనుల నిర్మాణం తదితర అన్ని అంశాలను ఒకే చోట అమలు చేసేలా ఒక గ్రామాన్ని గుర్తించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల్లో లోపల ఎందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిసి ఆర్ సి కార్డులను త్వరితగతిన జారీ చేయాలని, సాయిల్ టెస్టింగ్ లో సాంకేతికత అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ, పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమాలను లక్ష్యాల్లో చేర్చాలని పశు సంవర్ధక శాఖ జేడీని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను అక్టోబర్ లోపు పూర్తి అయ్యేలా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎంఐపీ పిడిని ఆదేశించారు.. బనవాసిలో టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి తదుపరి చర్యలపై రాష్ట్రస్థాయిలో ఫాలో అప్ చేయాలని ఏపీఐఐసి, చేనేత జౌళి శాఖల అధికారులను ఆదేశించారు. టెక్స్టైల్ పార్క్ లో సైట్ డెవలప్మెంట్ చేసేందుకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. దూపాడు, పాణ్యం రైల్వే లైన్ కు సంబంధించి త్వరితగతిన తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీజెడ్ ఎం ను ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించి పి ఎం సూర్య ఘర్ లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని ఎస్ ఈ ని ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఏమైనా సమస్యలు ఉన్నాయని కలెక్టర్ ఎస్ ఈ ని ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణంతో పాటు నీటి సంరక్షణ పనులు తదితర పనులను చేపట్టే విధంగా లక్ష్యాలను రూపొందించుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు. జిల్లాలో పిపిపి మోడ్లో పర్యాటక అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారి,కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఏ ఏ ప్రదేశాల్లో పర్యాటక అభివృద్ధికి వీలవుతుందో ఆ వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేపడుతున్న మరమ్మతులను టాయిలెట్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే బిసి సంక్షేమానికి సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధులు ఒక కోటి రూపాయలు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ 50 లక్షల రూపాయలతో హాస్టళ్ల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతోందని, పూర్తిగా మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించి, పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు. బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ లేని 81 గ్రామాల్లో కనెక్షన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు.. పీ ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను గుర్తించే అంశంపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సిపిఓను ఆదేశించారు.. జిల్లాలో వక్ఫ్ ప్రాపర్టీస్ పై సర్వే చేయించి, వాటి సంరక్షణకు వీలుగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్లను రూపొందించాలని డిఆర్ఓ మైనారిటీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.. మున్సిపాలిటీలలో శివారు ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు..సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు..


# కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలి

**జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**



కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ కోరుతూ కర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ బృందం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారంకర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలిసి వినతిపత్రం అందచేశారు. జర్నలిస్ట్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ప్రెస్ క్లబ్ లు ఉండడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి సులభతరం అవుతుందని అన్నారు.అదేవిదంగా కర్నూలులో ప్రెస్ క్లబ్ లేకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ శాఖల్లో ప్రజలు పడుతున్న సమస్యలను ఎవరికి పిర్యాదు చేయాలో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు.దీంతో ప్రజలకు,జర్నలిస్ట్ లకు నష్టం వాటిల్లుతుందన్నారు.కావున అధికారులు కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే సమస్యపై పరిశీలన చేసి పరిష్కరించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ తరఫున పి. వెంకటేశ్వర్లు, భూపాల్, రమేష్,విశ్వనాథ్, శివ,వీరేష్, శివయ్య, సుధాకర్, మురళి, రాజు,దేవరాజు,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# బృందావనాన్నికి విశేష పూజలు



మంత్రాలయం ఏప్రిల్ 21(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సోమవారం మూల బృందావ నాన్నికి విశేష పూజలు నిర్వహిం చారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో బృందా వనా న్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం, సుప్రభాత సేవ, తులసి అర్చన, ఉత్సవ రాయ ల పాద పూజ, కనక మహా పూజ నిత్య నిర్మల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆదిపరాశక్తి మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు.

# తిన్నెలపూడి లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు





కోట ఏప్రిల్ 21 (శ్రీ చక్ర) : కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీలో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి నుండి శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని సోమవారం టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం.సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తిరుపతి స్విమ్స్ నుండి ఏర్పాటు చేసిన క్యాన్సర్ వైద్య శిబిరంలో స్థానిక తిన్నెలపూడి గ్రామానికి చెందిన మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతి సిమ్స్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ హరిత మాట్లాడుతూ మహిళల్లో రొమ్ము,గర్భాశయం,పలు రకాలకు చెందిన క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామన్నారు.ప్రథమంగా పలువురికి పరీక్షలు నిర్వహించామని అనంతరం నిర్ధారణ చేయబడుతుం దన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ హరిత,స్విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ప్రియాంక ,నిశాంతి,రాజేశ్వరి,సర్పంచ్ కర్లపూడి నాగభూష ణమ్మ,ఆశా వర్కర్లు మన్నె.వెంకటం మణమ్మ,బైన. కోటేశ్వరి,ఏ ఎన్ ఎమ్ దారా. శ్రీలక్ష్మి,ఎమ్ ఎల్ హెచ్ పీ భార్గవి ,గ్రామస్థులు పాల్గొన్నారు

# రైతు ఆత్మహత్య పై ప్రాథమిక విచారణ

మంత్రాలయం, ఏప్రిల్ 21(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగురు గ్రామంలో రైతు పెద్దయ్య ఆత్మహత్య గల కారణాలపై సోమవారం ప్రాథమిక విచారణ చేపట్టామని మండల వ్యవసాయ అధికారి జీరాగణేష్ తెలిపారు. గత రెండు రోజుల క్రితం మృతుడు కరువ పెద్దయ్య భార్య కురువ వీరనాగమ్మ అప్పుల బాధతో యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మంత్రాలయం పోలీసు స్టేషన్‌లోఫిర్యాదు మేరకు మండల వ్యవసాయ అధికారి జీరాగణేష్ సిబ్బందితోకలిసివిచారణచేపట్టారు.విచారణలో భాగం గా సూగూరు గ్రామంలో మృతుడి భార్య, కుమారులను విచారణ చేసి ఆత్మహత్య గల సంబంధిత సమాచారాన్ని పై అధికారులకు నివేదిక పంపుతునట్లు మండల వ్యవసాయ అధికారి జీరాగణేష్ తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY
మంగళవారం 22 ఏప్రిల్ 2025


## జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామంలో శేషమ్మ సోఫ్ చిన్న వెంకటరమణ నుంచి వారసత్వంగా వచ్చిన 0.50 ఎకరముల భూమిని డీఆర్డీఓ వారు తీసుకున్నారు. శేషమ్మ పరిహారం కోసం హైకోర్టు వారికి 25654/2022 ద్వారా రీట్ వేసింది కానీ వీపీ 40116/2018 లో శేషమ్మ సంతకం చేయలేదు. కేవలం 25654/2022లో మాత్రమే నోటీసులు పొందింది. కానీ దళారి రిట్ వీపీ 40116/2018 శేషమ్మ సంతకం లేకుండా నోటీసులు ఇవ్వకుండా శేషమ్మ సంతకాలు ఫోర్జరీ చేశారు. దళారి సంబంధించిన వీపీ 40116/2018 మాత్రం ఏ నోటీసులు లేకుండా సంతకాలు లేకుండా ప్రభుత్వానికి పంపారు. ఎప్పుడో చనిపోయిన వారి సంతకాలు చేసి మరి రీట్ వేసి నోటీసులు , ఫీల్డ్ ఎంక్వయిరీ ఏది లేకుండా ప్రభుత్వానికి జీవో కొరకు పంపారు. ఈ విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ చట్టం అందరికి ఒకేలా పనిచేయాలి కానీ దళారికి ఒక చట్టం సామాన్యులకు ఒక చట్టం పనిచేస్తుంది. దళారికి నోటీసు లేదు ఏ ఎంక్వయిరీ లేదు కానీ శేషమ్మ స్వయంగా ఉండి బ్రతికి ఉన్న అర్హులైన రైతులకు అడ్డంకులు ఫోర్జరీ చేసి ఫైలు ముందుకు నడిపిన వారిని గుర్తించి చట్టమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ ని కోరిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివిటీ సెక్రటరీ పాలకొలను రమేష్ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పునరావృతమవుతున్న సమస్యలపై నిశిత పరిశీలన అవసరం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 21(శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వస్తున్న ఫిర్యాదుల్లో పునరావృతం అవుతున్న సమస్యలపై అధికారుల నిశిత పరిశీలన అవసరమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వచ్చిన సమస్యలను పరిశీలించి, చట్ట పరిధిలో పరిష్కరిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతారోహకుడు సురేష్ బాబుకు ప్రోత్సహంగా ఆర్థిక సాయం అందచేత: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): నేపాల్ దేశంలో ఉన్న ప్రపంచంలోనే ఎత్తైన 7వ శిఖరం ధౌలగిరి శిఖరం అధిరోహించేందుకు భారతదేశంలోనే అతి చిన్న వయసు పర్వతారోహకుడైన సురేష్ బాబు అనే వ్యక్తికి ప్రోత్సాహంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..జియోమైసూర్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల కింద ఆర్థిక సాయం అందచేసిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సురేష్ బాబుకు లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా గోనెగండ్ల గ్రామ నివాసి అయిన 25 సంవత్సరాల వయస్సు ఉన్న సురేష్ బాబు చిన్న వయసులోనే ప్రపంచంలోని ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారని, ఇప్పటివరకు ఇతడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 25 శిఖరాలు అధిరోహించడమే కాకుండా అతి తక్కువ సమయంలోనే మనకున్న 7 ఖండాలలో 5 ఖండాలలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించి, తక్కువ సమయంలోనే ఎక్కువ పర్వతాలు అధిరోహించిన వ్యక్తిగా రికార్డ్ సృష్టించడం అభినందనీయమన్నారు..అతనిలో ఉన్న ప్రతిభను గురించి ప్రోత్సహించేందుకు ఆర్థిక సహాయం అందించిందిన జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కిషోర్ రెడ్డి, జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

**సీఎమ్ఓ కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) లో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లాగిన్ లో 14 రోజుల నుండి 2 అర్జీలు, 15 రోజుల నుండి 1 అర్జీ, సిడిపిఓ, కర్నూలు వద్ద 11 రోజుల నుండి 2 అర్జీలు, తహసిల్దార్, కర్నూలు అర్బన్ వద్ద 14 రోజుల నుండి 1 అర్జీ ఉన్నా, వాటిని ఇంతవరకు ఓపెన్ చేయలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహించడం తగదని కలెక్టర్ పేర్కొన్నారు.. అదే విధంగా రీ ఓపెన్ అయిన వాటిలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వారి వద్ద ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, కర్నూలు ఆర్డీఓవద్ద20,పత్తికొండఆర్డీఓవద్ద 11, సర్వే ఏడి వద్ద 5, డిఆర్డిఏ పిడి, మెప్మా పిడి ల వద్ద 2, దేవాదాయశాఖ, విద్యా శాఖ , అటవీశాఖ, డిపిఓ, డ్వామా, హౌసింగ్ ల వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అంశం పై ఒక సమీక్ష ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోండి

**వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలు" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింత చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను "9552300009" నెంబర్ ద్వారా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 15వ తేది నుండి ఇంటివద్ద నుంచే పౌరసేవలు ? "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం అయ్యాయన్నారు.. ఈ వేదిక ద్వారా ప్రజలు ప ధృవపత్రాలు, లైసెన్సులు, పన్నుల చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్ష ఫలితాలు వంటి 250 కి పైగా సేవలను పొందవచ్చునన్నారు. అవినీతికి తావు లేకుండా వేగంగా సేవలు అందించేందుకు ఇది మరో ప్రగతిశీల చర్యగా నేటి సుపరిపాలనలో నిలవనుందన్నారు.. ఈ సువర్ణావకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకొని , తమకు కావలసిన పౌర సేవలను త్వరితగతిన




పారదర్శకంగా పొందగలరని కలెక్టర్ కోరారు.. వాట్సాప్ మెసేజ్ మాత్రమే కాదు, వాయిస్ మెసేజ్ ద్వారా కూడా సేవలు అందే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా మెచ్చుకోదగిన విధంగా వ్యవస్థ రూపొందించబడిందన్నారు. స్మార్ట్‌ఫోన్ లేని వారి కోసం ఎస్ఎంఎస్ ద్వారా సేవలు పొందే అవకాశాలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు.. ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా అన్ని శాఖల డేటాను అనుసంధానిస్తూ, ప్రతి పౌరుడి సమాచారం ఆధారంగా సేవలను అందించనున్నారన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ధృవపత్రాల నిజనిజాలను గుర్తించే సదుపాయం కూడా ఈ వేదికలో ఉంటుందన్నారు.. ప్రస్తుతం మనమిత్ర తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని భాషల్లో సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నారన్నారు.. ఇళ్లకు వెళ్లి , సంబంధిత గృహ యజమానికి వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తూ కరపత్రములను అందించాలన్నారు. అదే విధంగా శక్తి యాప్, సైబర్ నేరాల పైన కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నా కుమారుడు రమేష్ కి కర్నూలు, బళ్ళారి చౌరస్తా దగ్గర ఉన్న కరెంటు ఆఫీసులో ఎఈ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అందులో పని చేసి రిటైర్ అయిన ఉద్యోగి జి. రామాంజనేయులు రూ. 22 లక్షలు తీసుకొని మోసం చేశాడని న్యాయం చేయాలని కర్నూలు, సీతారాం నగర్ కు చెందిన శాంతమ్మ ఫిర్యాదు చేశారు. వాట్సాప్ లో తెలియని వ్యక్తులు లింక్ పంపారు. లింక్ ను క్లిక్ చేసిన తర్వాత ఆన్ లైన్ ట్రేడింగ్ ఇన్విస్టిమెంట్ అని , మొదటగా కొంత డబ్బులు పెట్టుబడి పెడితే రూ. 1 లక్ష 20 వేలు విత్ డ్రా ఆప్షన్ ఇచ్చారు. స్నేహితులు, తెలిసిన వాళ్ళతో కలిసి నాయొక్కబ్యాంక్ అకౌంట్ నుండి 18 విడతలుగా పెద్ద మొత్తంగా 62 లక్షలు వారి ఖాతాలో జమ చేసిన తర్వాత విత్ డ్రా ఆప్షన్ ఇవ్వకుండా నా మొబైల్ నెంబర్ ను బ్లాక్ చేసి మోసం చేశారని, సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేయించడం జరిగింది . ఎఫ్ ఐ ఆర్ చేయించి ఫ్రిజ్ చేసిన మొత్తాన్ని కోర్టు నుండి ఇప్పించగలరని, ఆర్థికంగా బాగా నష్టపోయామని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన ఒక బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఇద్దరు వ్యక్తులు కలిసి ఎన్ ఆర్ పేట హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఎటి ఎంలోపలికి నాతో పాటు వచ్చారు. డబ్బులు డ్రా చేసి ఇస్తామని , హెల్ప్ చేస్తామని చెప్పి, నా ఎటిఎం కార్డు ను మార్పు చేసి , వాళ్ళ ఎటిఎం కార్డు నాకు ఇచ్చి మోసం చేశారని, నా ఏటీఎం కార్డు నుండి వెంటనే రూ. 50 వేలు డ్రా చేసుకున్నారని, సిసి కెమెరాలలో వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కర్నూలు, ఎన్ ఆర్ పేటకు చెందిన ఇక్బాల్ భాషా ఫిర్యాదు చేశారు. నా కుమారుడు, కోడలు కలిసి నేను నా ఇంటి నుండి వెళ్ళి పోవాలని నన్ను చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , వేరే వారికి ఇంటిని రిజిస్టర్ చేసి ఇచ్చామని చెబుతూ మోసం చేస్తున్నారని కర్నూలు, నాగిరెడ్డి కాలనీ కి చెందిన మహబూబ్ భాషా ఫిర్యాదు చేశారు. ఇళ్ళు పడిపోయింది . తిరిగి కట్టించుకుందామంటే రెండవ కుమారుడు వెంకటేష్ అడ్డుపడుతున్నాడని ఎమ్మిగనూరు, చెన్నాపురం గ్రామం కు చెందిన హనుమక్క ఫిర్యాదు చేశారు. 5 ఎకరాల పొలం ఉంది. నా కు ఒకటే కమార్తె ఉండడంతో 6 మంది నా దాయాదులు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని దేవనకొండ మండలం, పల్లెదొడ్డి గ్రామం కు చెందిన హరిజన రంగమ్మ ఫిర్యాదు చేశారు. గూడూరు కు చెందిన ఒక వ్యక్తి కర్నూలు, బి. తాండ్రాపాడు దగ్గర ఒక ప్లాట్ ఇప్పిస్తానని చెప్పి రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని సి. బెళగల్ మండలం, పోలుకల్లు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్

ఎమ్మిగనూరు (శ్రీచక్ర):-సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకంవైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ రెడ్డి మోసం చేశారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారన్నారు. సోమవారం స్థానిక కుర్ణీ కల్యాణ మండపంలో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్



రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాట ప్రకారం 16 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేశామన్నారు. ఇందుకు ఎమ్మిగనూరు ప్రజల తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. పాస్టర్లకు ఐదు వేలు, ఆర్చిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని సరిదిద్దుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో డీఎస్సీ పోస్టు అత్యధిక రావడం సంతోషకరమన్నారు.

## వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలి :కె.వేణుగోపాల్,సెట్కూరు సిఈఓ

కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలని సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ సూచించారు.సోమవారం నగరంలోని సమాచార శాఖ భవన్ లో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు. రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ లు విజయ్ కుమార్,చంద్రశేఖర్ లు మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయ్,చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, భూపల్, రమేష్,సుధాకర్,మురళి,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం.

**బాధితురాలికి ప్రమాద బీమా ను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం ఏప్రిల్ 21( శ్రీచక్ర )ఆపదలోఉన్నకుటుంబానికి కూటమి ప్రభుత్వంఅండగా ఉంటుందని, కుటుంబంలో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రమాద బీమా ఉపయోగపడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పట్టణానికి చెందిన గొల్ల కృష్ణంరాజు ఇటీవలే మరణించారు. ఆ కుటుంబానికి టీడీపీ ప్రమాద బీమాకింద రూ 5 లక్షలను బాధితురాలు దుర్గకు అందించారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ నుంచి ఇన్సూరెన్స్ డబ్బు తీసుకురావడంలో కృషిచేసిన ఉప్పులూరి చంద్రశేఖర్ ( రజక కార్పొరేషన్ డైరెక్టర్), జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ ఇరువురిని ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు.


## కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట

**పెంటాతలాన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చప్పిడి**




రామచంద్రపురం, ఏప్రిల్ 21 (శ్రీచక్ర) ఆంధ్ర రాష్ట్రంలో క్రీడలకు కటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గ జీవో నెంబర్ 74 రద్దుచేసి కొత్తగా జీవో నెంబర్ 4 విడుదల చేయడం హర్షనీ యమని మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర చైర్మన్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులు అందరి తరపున నవ్యాంధ్ర రూపశిల్పి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు.రాష్ట్రంలో క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఇవ్వాలని భావించిన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుకి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడాశాఖ అధికారులకు డాక్టర్ చప్పిడి ధన్యవాదాలు తెలియచేశారు. శనివారం విడుదల చేసిన స్పోర్ట్స్ కోటా జీఓ.4లో 65 క్రీడలను చేర్చడం జరిగిందన్నారు. ఈ 65 క్రీడలను రెండు కేటగిరీలుగా (ఏ, బి) విభజించడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలోలేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో శాప్ గుర్తింపు ఉన్న క్రీడాసంఘాల సర్టిఫికెట్స్ మాత్రమే పరిగనిస్తామని తెలపడం జరిగిందని,ఉద్యోగాల భర్తీలో కేటగిరీ ఏ లో ఉన్న క్రీడలకు ఉద్యోగాలు ఇచ్చిన తరువాత మిగిలితే కేటగిరి బి వారికీ ఉద్యోగాలు ఇస్తారని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరావు తెలిపారు. 2026 జనవరిలో మేఘాలయలో జరిగే జాతీయ క్రీడలలో మన రాష్ట్రం తరపున ఖచ్చితంగా మెడల్స్ సాధించే దిశగా క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా ముస్లింలు శాంతియుత రాలి



రామచంద్రపురం, ఏప్రిల్ 21( శ్రీచక్ర)భారత రాజ్యాంగ ఆర్టికల్ 25కి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ డాక్టర బి. అర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న ముస్లింలు శాంతిరాలిన నిర్వహించారు.ఈమేరకు సోమవారం రామచంద్రపురం పట్టణ,ద్రాక్షారామ, దొడ్డంపేట, చేదువాడ, కాజులూరు, గొల్లపాలెం, అంజూరు, పసలపూడి, గ్రామాల నుంచీ పెద్ద సంఖ్యలో ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీని ద్రాక్షారామ యానాం సెంటర్ నుంచీ బయలుదేరి రాజగోపాల్ సెంటర్ కి చేరుకొని అక్కడ మానవహారంగా చేసి అక్కడ నుండి అర్ డి ఓ ఆఫీస్ చేరారు. ముస్లిం స్త్రీ పురుషులు సామాజిక వేత్తలు. లౌకికవాదులు. రాజకీయ ప్రతినిధులు. కమ్యూనిస్టు సోదరులుర్యాలీగా తరలివచ్చి ఆర్డిఓ దేవరకొండ అఖిలకి వక్ఫ్ సవరణ చట్టంలో ని లోపాలను వివరించి తమ నీరసనను ,వారి ఆవేదన కేంద్ర ప్రభుత్వం , రాష్ట్రపతికి తెలియచేయాలని వినతి పత్రం అందజేసారు రామచంద్రపురం నియోజకవర్గ వక్ఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పలువురు ముస్లింలు శాంతిరాలిలో పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబాకు రజిత 'ఛత్రం' బహుకరణ

రామచంద్రపురం, ఏప్రిల్ 21( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో స్థానిక శివాలయం పార్కు వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయంలో కొలువైయున్న, శ్రీషిరిడి సాయిబాబావారికి రామచంద్రపురం 23వ వార్డు శివాలయం వీధి కాపురస్తులు వాడ్రేవు రామ్మూర్తి సతీమణి రాజరాజేశ్వరి సుమారు రెండు లక్షల ఇరవై వేలు రూపాయలు విలువచేసే "రజిత ఛత్రం" బాబా కి బహుకరించారు. ఇటీవల మృతిచెందిన దివంగత వాడ్రేవు సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం ఈ రజిత ఛత్రాన్ని బహుకరించినట్లు ఆమె తెలిపారు. ఆలయ అర్చకులు మద్దిరాల రాజ్ కుమార్ ఛత్రానికి పూజలు చేసి స్వామివారికి అలంకరించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మూడో వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, పాలూరి గోపాలకృష్ణ లకు ఛత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు 23వ వార్డు కౌన్సిలర్ వాడ్రేవు సాయిప్రసాద్, రత్న పద్మావతి , వాడ్రేవుశ్రీనివాస్ భాను గాయత్రి, వాడ్రేవు వీరేశలింగం, విన్నకోట శ్రీనివాస్ లలిత తదితరులు పాల్గొన్నారు.




# వీరవాసరంలో పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమం

వీరవాసరం ఏప్రిల్ 21( శ్రీ చక్ర )ఈనెల 22 వరకు జరగుతున్న పోషణ పక్వాడా కార్యక్రమం లో భాగంగా వీరవాసరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 1000 రోజుల సంరక్షణ లో బాగంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు ఎంపీటీసీ జి విజయలక్ష్మి ఎంపీపి వి దుర్గాభవాని , గుండా రామకృష్ణ, ఇంచార్జ్ ఎంపీడీవో అప్పారావు, తాసిల్దార్ రామాంజనేయులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ భీమవరం ప్రాజెక్ట్ ఆపీసర్ టీ కె వి లక్ష్మి కాంతం పర్యవేక్షకు రాలు పి బి వి ఎల్ సరోజిని వీరవాసరం మండలం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సర్పంచ్ మంగతాయారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అందరూ మంచి పోషకాహారం తో పాటు డాక్టర్ సూచనలు పాటిస్తూ చిన్నపాటి శారీరక వ్యాయామం కూడా క్రమం తప్పకుండా చేసీ సుఖ ప్రసవం అవ్వాలని ఆకాంక్షించారు. వీరవాసరం ఎంపీటీసీ సిడీపీఓ తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి పాల విశిష్టత, అనుబంధ పోషకాహారం ఆహారంలో వైవిద్యం మొదలగు అంశాల గురించి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టీవీ, సెల్ పోన్ ప్రభావం తల్లుల పై ప్రభావం చూపించకూడదు అని, పిల్లల పోషణ విషయం లో తల్లిదండ్రులు ఇద్దరు శ్రద్ధ వహించాలి అని తెలియ జేసారు ఎంపీటీసీ విజయలక్ష్మి ఎక్కడ మహిళలు చైతన్యం కలిగిఉంటారో అక్కడ కుటుంబ వ్యవస్థ బలంగా ఉండి.ప్రజలు అందరూ కూడా ఆరోగ్యంగా వుంటారని పోషకాహారం మీద మహిళలు అవగాహన కలిగి ఉండాలని తెలియ జేశారు. పర్యవేక్షకు రాలు పి బి వి ఎల్ సరోజిని తల్లితండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి అని , ప్రతి రోజు వంట చేసేటప్పుడు ఈ రోజు కుటుంబం మొత్తానికి సమతులాహారం తయారు చేస్తున్నామా అనేది మహిళలు తెలుసు కోవాలి అని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు వివిధ పోషక విలువలు కల్గిన ఆహార పదార్థాలు ను తయారు జేసి కూరగాయలు, పండ్లు తో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నది. చివరగా గర్భవతులుకు సామూహిక శ్రీమంతాలు ఏర్పాటు చేశారు







## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్పీ









భీమవరం ఏప్రిల్ 21 శ్రీ చక్ర )మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, భీమవరం శాఖ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజల, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు దాతలు, స్వచ్ఛంద సేవ సంస్థలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తున్నాయని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవతా సేవా సంస్థ సేవలను కొనియాడుతూ నిర్వాహకులను అభినందించారు. సంస్థ అధ్యక్షులు పెన్మెత్స రామ్మోహన వర్మ, చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజులు మాట్లాడుతూ సంస్థ సభ్యుల సహకారంతో చలివేంద్రంలో వేసవి చివరి వరకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం డి.ఎస్పి. జయసూర్య, వన్ టౌన్, టూ టౌన్, రూరల్, ట్రాఫిక్ సి.ఐ.లు నాగరాజు, కాళీ చరణ్, శ్రీనివాసరావు,శ్రీనివాస్,మానవతాసంస్థకో- చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి (బాబు), కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర ప్రసాద్,ఇందుకూరి ప్రసాదరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లు శ్రీనివాస్, సత్యనారాయణ రాజు, ఇందుకూరి శివాజీవర్మ,సబ్ ఇన్స్పెక్టర్ఇబ్రాయిల్,కృష్ణాజి,పోలీస్ సిబ్బంది, మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.43,402 కోట్లు**
**సబ్సిడీపై పవర్ టిల్లర్లు, పంపిణీలో మంత్రి సుభాష్**





కాజులూరు, ఏప్రిల్ 21(శ్రీచక్ర)దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సంసిద్ధంగా ముందుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కాజులూరులో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు రాయితీపై మంజూరైన పవర్ టిల్లర్స్11, ( చిన్న ట్రాక్టర్లు ), స్ప్రేయర్లు 7 మంది రైతులకు సోమవారం మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, మండల ప్రజా పరిషత్ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారి అశోక్, కూటమి నాయకుల సమక్షంలో మంత్రి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశంలో 62 శాతం జనాభా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ రంగానికి రూ.43 వేల 402 కోట్లు రూపాయలు బడ్జెట్లో కేటాయించిందని అన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, ప్రకృతి వ్యవసాయం, రైతులకు వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, డిజిటల్ వ్యవసాయం, విత్తనాలకు రాయితీ, ఎరువుల సరఫరా, పంటల భీమా, ఉద్యానవన శాఖ, సహకార సంఘాలకు రుణాలు తదితర రంగాలకు అత్యధిక ప్రాముఖ్యత ఇచ్చి బడ్జెట్లో కేటాయింపులు చేసి అన్నదాతను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి రైతాంగానికి మధ్య వారదులుగా వ్యవసాయ శాఖ అధికారులు ఉండి, రైతాంగం సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు, మండల వ్యవసాయాధికారి అశోక్,యాళ్ళ కృష్ణారావు, కూనపరెడ్డి శివకృష్ణవనుం వీరబ్రహ్మం,పేపకాయల బాబ్జీ, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విదులు బహిష్కరణ



రామచంద్రపురం, ఏప్రిల్ 21(శ్రీచక్ర)మహారాష్ట్రలోని అంబజోగాయిలో సెషన్స్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఒక మహిళా అడ్వొకేట్ పై జరిగిన దాడికి, అలాగే కర్ణాటక రాష్ట్రంలో ప్రాక్టీస్ చేస్తున్న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహాధ్యక్షులు వై.ఆర్. సదాశివ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా రామచంద్రపురం అసోసియేషన్ ఆధ్వర్యంలో విదులను బహిష్కరించారు . ఈమేరకు సోమవారం ఈ సందర్భంగా న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో నినాదాలతో తమ నిరసన తెలియచేసారు.ఈసంర్భంగా బార్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు మాట్లాడుతూ ఆయా రెండు చోట్ల న్యాయవాదులు పై జరిగిన దాడులను హేయమైన చర్య అని ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు నరసింహమూర్తి, కోశాధికారి చింతపల్లి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీలు పి వి ఎస్ జానకి, శేషుకుమార్, మహిళా ప్రతినిధి లాఖాని పద్మకమలకుమారి, మహిళాన్యాయవాదులు,పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాడుతాం.

**ఉమ్మడి పశ్చిమ ,తూర్పుగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి**



వీరవాసరం ఏప్రిల్ 21( శ్రీ చక్ర )ప్రజా సమస్యల పట్ల తక్షణం స్పందించడం జరుగుతుందని ఉమ్మడి పశ్చిమ ,తూర్పుగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి తెలిపారు .వీరవాసరం మండలం రాయకుదురు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ నాటకళాపరిషత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సత్కార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా టీచర్లు, బోధ నేతర సిబ్బంది, రైతులకు ,రైతు కార్మికులకు ఏ చిన్న కష్టం వచ్చినా కచ్చితంగా ముందుంటానన్నారు. వీరవాసరం మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణదేవరాయ నాట కళాపరిషత్, సేవా ట్రస్ట్ సభ్యులు కోరడంతో శాసనమండలిలో చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ నాటకళాపరిషత్, సేవా ట్రస్ట్ అధ్యక్షులు గోపాలకృష్ణ కేఎస్ఆర్కే ,తోట విజయ్ కుమార్( బుజ్జి), దేవి రెడ్డి పుల్లారావు, కండిబోయిన నాగ మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

**ఘనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు**

ఒసాకా,జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది.కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది.భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు.ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్‌పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం.

# ఏపీలో స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు

విజయవాడ. ఏప్రిల్ 21 రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడూ లేదా వాహనాల్లో వెళ్తున్నప్పుడు రోడ్డుపక్కన వీధి వ్యాపారులను మనం గమనిస్తూనే ఉంటాం. తినుబండారాల దగ్గర నుంచి వస్తువుల వరకూ విక్రయిస్తూ ఉంటారు. పొట్టకూటి కోసం రహదారుల పక్కన, తోపుడు బండ్ల మీద చిరువ్యాపారులు.. తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంటారు. కూటి కోసం కోటి కష్టాలు అన్నట్లుగా వారి ఇబ్బందులు వారివి. అయితే వీధి వ్యాపారుల కారణంగా అప్పుడప్పుడూ రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతూ ఉంటుంది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో వారి జీవనోపాధి దెబ్బతీయకుండా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు అమలు చేస్తోంది.పట్టణాల్లో రద్దీ?ని నియంత్రించేందుకు, వీధి వ్యాపారులకు పరిశుభ్రమైన వ్యాపార పద్ధతులు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ 2013లో ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించింది. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద వీధి వ్యాపారులకు కంటైనర్ షాపులు నిర్మించి ఇవ్వనున్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కంటైనర్ షాపులు నిర్మించి వీధి వ్యాపారులకు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టుగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పుడు శ్రీకాకుళంలోని కొత్తవంతెన రహదారిలోవీధి వ్యాపారులకు కంటైనర్లు నిర్మించి ఇవ్వనున్నారు.పట్టణాలు, నగరాల్లో రోడ్ల పక్కన ఆహార పదార్థాలు, వ్యాపారాలు చేసేవారికి స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద కంటైనర్లు కేటాయిస్తారు. 18 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే స్థానిక సంస్థలో వివరాలు నమోదు చేసుకుని ఉండాలి. అర్హులకు స్ట్రీట్ వెండర్స్ కమిటీ ద్వారా అందరి సమక్షంలోనే ఈ కంటైనర్ దుకాణాలు కేటాయిస్తారు. ఒకే రకమైన ఆహార పదార్థాలు, ఉత్పతులు విక్రయించేవారికి వీటిని కేటాయిస్తారు. ఈ కంటైనర్ దుకాణాలలో అవసరమైన అన్నిరకాల మౌలిక సదుపాయాలు, రూఫ్ టాప్ సీలింగ్, సోలార్ విద్యుత్తు, ఉచిత వైఫై, అధునాతన ఫర్నీచర్ ఉంటాయి. అలాగే ఆహార పదార్థాల తయారీ, మార్కెటింగ్‌పైనా ప్రత్యేక శిక్షణ అందిస్తారు.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు

కాకినాడ. ఏప్రిల్ 21 తన దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న దళిత కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసి ఆపై డోర్ డెలివరీ చేసిన సంఘటన పై ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.. దీనిపై తమకు ఇంకా సరైన న్యాయం జరగలేదంటూ మృతుడి కుటుంబికులు ఎన్నికలకు ముందు చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై న్యాయ విచారణ చేపట్టి న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం రంపచోడవరంకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.. చాలా కాలంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మానేశాడు.. ఇదిలా ఉంటే 2022 మే 19న ఇంటి నుంచి వెళ్లిన సుబ్రహ్మణ్యం తిరిగి రాలేదు. అయితే తెల్లవారు జామున ఓ కారులో గుర్తు తెలియని వ్యక్తి సుబ్రహ్మణ్యం మృతదేహం తీసుకొచ్చి వదిలి వెళ్లిపోయాడు. ఈ సంఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. దళిత సంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి.. అయితే వైసీపీ ప్రభుత్వం నిందితున్ని కాపాడుతోందని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.. ఈక్రమంలోనే అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్ట్‌చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్ కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు మానవ హక్కుల రక్షణ కోసం



సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులు తప్పించుకునే విధంగా పోలీసులు చార్చిషీట్ రూపకల్పన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.. హత్య సంఘటన అనంతరం 88 రోజులకు దాఖలు చేసిన చార్చిషీట్‌ను అప్పట్లో న్యాయ స్థానం తిరస్కరించింది. అందులో సాంకేతి ఆధారాలు, నిందితుల కదలికలు తదితర అంశాలు లేకుండా చార్జిషీట్‌లో లేకపోవడమే తిరస్కరణకు కారణమని బాధితుల తరపున వాదించిన న్యాయవాది సుబ్బారావు వెల్లడించారు. 2023 ఏ?రపిల్ 14న అనుబంధ చార్జిషీట్‌ను వేశారు. గడువులో దాఖలు చేయకుండా నిందితుడుకు బెయిల్ వచ్చేవిధంగా అప్పటి ఎస్పీ, డీఎస్పీ ఆలస్యం చేశారని విమర్శలున్నాయి..

అప్పట్లో తానే హత్యచేశానని విచారణలో ఎమ్మెల్సీ అనంతబాబు అంగీకరించినట్లు మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు కూడా.. చార్చిషీట్ ఆలస్యం వల్లనే మద్యంతర బెయిల్ వచ్చిందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే మృతుడి తల్లితండ్రులు నూకాలమ్మ, సత్యనారాయ ణలు మాత్రం మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా మంచి ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమిoచడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోందంటున్నారు..

# వేగంగా గిరిజన వర్శిటీ పనులు

విజయనగరం. ఏప్రిల్ 21 కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణం పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయనగరం జిల్లా వెంటాడ మండలం కుంటినవలసలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోంది. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన యూనివర్సిటీ నిర్మాణ పనులు, తాజా పరిస్థితులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు.గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించింది. అందులో ఇదివరకే రూ.340 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల గిరిజన యూనివర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం చంద్రబాబు సూచించారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని చంద్రబాబు వర్సిటీ వీసీకి చెప్పారు. యూనివర్సిటీకి తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వేగంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి 2 కిలోమీటర్ల మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేయాలని వీసి చెప్పగా... ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని చంద్రబాబు అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం కాగా, ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాస్తానన్నారు సీఎం చంద్రబాబు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకికి లేఖ రాస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయింది. అప్పటి నుంచి అద్దె భవనాల్లో విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వర్సిటీ నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఏదీ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై మరోసారి దృష్టిసారించింది. ప్రస్తుతం 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులు చదువుతుండగా.. సొంత భవనాలు పూర్తయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుంది. ఉద్యోగం సాధించేలా, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు గిరిజన యూనివర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా, ఉద్యోగాల సాధన దిశగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు

విజయవాడ, ఏప్రిల్ 21 ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు.

# కారుమూరి మెడకు 690 కోట్ల టీడీఆర్ స్కాం

ఏలూరు. ఏప్రిల్ 21 ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏలూరు జిల్లా వైసీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్ కూటమి ప్రభుత్వంతో పాటు మళ్ళీ పాత కేసులను బయటకు తోడేలా చేసేయంటూ టాక్ విన్పిస్తోంది.ఇటీవల ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు చేసిన వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో వైసిపిపై దాడులు చేస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు వరకు ఇంటి నుండి బయటకు లాగి కొడతామనీ, గుంటూరు తర్వాత నరికి చంపేస్తామని కారుమూరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీలో పెను దుమారాన్నే రేపుతున్నాయి. ఈ కామెంట్స్ పై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కూటమి నేతలంతా తీవ్రంగా స్పందించారు. తణుకు నియోజవర్గంలో కొందరు టిడిపి నాయకులు కారుమూరి వల్ల తమకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు.ఎప్పుడు సైలెంట్ గా ఉండే కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సైతం కారుమూరి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసాపురంలో జరిగిన సభలో మాట్లాడుతూ?రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్న హెచ్చరించిన వర్మ?ఆ తర్వాత పాలకొల్లు నియోజకవర్గంలో జరిగిన సభలో మాత్రం కారుమూరిపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తల జోలికి వస్తే చేతులు, కాళ్లు నరికేస్తానంటూ కేంద్రమంత్రి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఎవరినైనా చంపడానికి చేతులు లేకుండా, నడవడానికి కాళ్లు లేకుండా చేస్తానంటూ కారుమూరిని హెచ్చరించారు. ౹ఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతి చేసిన కారుమూరి నాగేశ్వరరావు త్వరలో జైలుకెళ్లడం ఖాయం అన్నారు. అయితే వర్మ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఇక కారుమూరి నాగేశ్వరరావు జైలుకి వెళ్లడం తప్పుదంటూ రకరకాల టాక్స్ పొలిటికల్ సర్కిల్స్ లో విన్పిస్తున్నాయి. నెక్ట్ లిస్టులో కారుమూరి పేరు ఉందంటూ ఇప్పుడు అంతా చర్చించుకుంటున్నారట.౹ఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతికి కారుమూరి పాల్పడ్డారంటూ కేంద్ర మంత్రి వర్మ చేసిన కామెంట్లు ఇప్పుడు హాట్ టాపిగ్గా మారాయి. టీడీఆర్ బాండ్ల స్కాంలో అసలేం జరిగిందంటూ ఇప్పుడు అంతా ఆరా తీస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారుమూరి..తన సొంత నియోజకవర్గమైన తణుకు పట్టణంలో అభివృద్ధి పేరుతో భారీ ఎత్తున సేకరించిన భూములపై ప్రస్తుత తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆరా తీస్తున్నారంట.తణుకు మున్సిపాలిటీలో టీడీఆర్ బాండ్ల స్కాంపై ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. వాస్తవానికి 2014 నుండి 19 వరకు అప్పటి తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు పట్టణ అభివృద్ధి కోసం 6వేల గజాలకు బాండ్లు ఇచ్చారు. అయితే 2019 నుండి 24 వరకు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కారుమూరి నాగేశ్వరరావు ఏకంగా 6 లక్షల గజాల వరకూ బాండ్లు ఇవ్వడంతో తీగలాగితే డొంక కదిలింది అన్నట్లు రాష్ట్రంలోనే భారీగా టీడీఆర్ బాండ్స్ స్కాం బయటపడేందుకు కారణమైందట.ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇప్పటికే ఏసీబీ విచారణ పూర్తయిందని..త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందట. అయితే ఏసీబీ నివేదికలో కారుమూరి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఆయన జైలుకెళ్లడం తప్పదనే చర్చ జరుగుతోంది. అయితే ఏసీబీ సమర్పించే నివేదికలో ఏముందనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కొరగాని కొయ్యగా ఆదినారాయణరెడ్డి

కడప, ఏప్రిల్ 21 జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యవహార శైలి చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా స్థానిక పరిశ్రమల యాజమాన్యాలకు, ఆయనకు మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో కొంతమంది నేతలతో సైతం ఆయన వివాదాలు పెట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి వర్గీయులతో వివాదం నడిచింది. అక్కడకు కొద్ది రోజుల తరువాత సొంత పార్టీ ఎంపీ సీఎం రమేష్ తో సైతం విభేదించారు ఆదినారాయణ రెడ్డి. ఇప్పుడు స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తోందని ఆరోపిస్తున్నారు ఆదినారాయణ రెడ్డి. స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తులకు సంబంధించి ముడుసరుకుల రవాణాను ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదినారాయణ రెడ్డి ఈ విషయంపై స్పందించారు. తనది తప్పని తేలితే రాజకీయాలనుంచి వైదొలుగుతానని స్పష్టం చేశారు.కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉంది. అయితే ఆ కంపెనీలో స్థానికులకు అవకాశం ఇవ్వాలని ఆదినారాయణ రెడ్డి కోరుతున్నారు. అయితే ఇప్పటికే కంపెనీలో కాంట్రాక్ట్ పనులకు సంబంధించి గడువు ఉంది. కానీ దానితో సంబంధం లేకుండా తన వర్గీయులకు పనులు కేటాయించాల్సిందేనని ఆయన తేల్చి చెబుతున్నారు. సంబంధిత యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆదినారాయణ రెడ్డి వర్గీయులు ఫ్యాక్టరీ ఉత్పత్తులు, ముడి సరుకుల రవాణాను అడ్డుకుంటున్నారన్నది ఒక ప్రచారం. ఇదే విషయంపై సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో పాటు మీడియాకు సమాచారం ఇచ్చింది. అలా వెలుగులోకి వచ్చింది ఆ వివాదం. దీనిపై ఆదినారాయణ రెడ్డి స్పందిస్తూ త్వరలో చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.కొద్ది రోజులుగా ఆదినారాయణ రెడ్డివ్యవహారం కూటమికి తలనొప్పిగా మారింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఫ్యాక్టరీల యాజమాన్యాలపై జులుం ప్రదర్శిస్తున్నారంటూ ఆదినారాయణ రెడ్డి పై విమర్శలు ఉన్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీలకు అవసరమైన ముడుసరుకు సరఫరా కాంట్రాక్టులతో పాటుగా అన్ని రకాల కాంట్రాక్టులు తన వారికే ఇవ్వాలనిఆదినారాయణరెడ్డిడిమాండ్ చేస్తున్నట్లుఆరోపణలువస్తున్నాయి. అయితే స్థానికుల తరుపున పోరాడుతున్నందునే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆదినారాయణ రెడ్డి చెబుతున్నారు. తనది తప్పని తేలితే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ ఆదినారాయణ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, చిలమకూరులో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్లు ఉన్నాయి. ఇది గతంలో ఇండియా సిమెంట్స్ ఆధీనంలో ఉండేవి. గత ఏడాది నుంచి అల్ట్రాటెక్ యాజమాన్యం పరిధిలోకి వెళ్లాయి. అయితే ఈ యూనిట్లకు ఫ్లైయాష్, సున్నపురాయి సరఫరా జరగకుండా ఇటీవల ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు.

# బీసీ సభలో ఓసీ నాయకుడు హావా

విజయవాడ. ఏప్రిల్ 21 సజ్జల ఈజ్ బ్యాక్.. అవును కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న సజ్జల ఇప్పుడు మీడియా ముందుకొచ్చారు. ఆయన కమ్ బ్యాక్ కోసం వైసీపీ ఏకంగా ఓ సభ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సభ బీసీలది. మరి బీసీ సభలో ఓసీ నాయకుడు సజ్జల ఎందుకు అనే అనుమానం అందరికీ రావడం కామన్. సభ బీసీలది అయినా వైసీపీలో బీసీల తరపున మాట్లాడే నాయకులెవరూ లేరని కాబోలు సజ్జలని తెరపైకి తెచ్చారు. ఆయనతోనే ఉపన్యాసం ఇప్పించారు. వైసీపీ బీసీల పార్టీ అని చెబుతూ.. బీసీలకు పెద్దగా మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా సజ్జలే లీడ్ తీసుకోవడం ఇక్కడ విశేషం. దీంతో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రోలింగ్ మొదలు పెట్టారు. వైసీపీలో బీసీ నేతల పరిస్థితి ఏంటో ఈ సభతోనే అర్థమైపోయిందని అంటున్నారు టీడీపీ నేతలు.ఇటీవల కొంతకాలంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో కనపడ్డంలేదు. సహజంగా జగన్ ఎక్కడుంటే ఆయన కూడా అక్కడ ఉండాలి. కానీ ఆయన లేకుండానే జగన్ నాలుగైదు సార్లు జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో కూడా మీటింగ్ లు జరిగాయి. సజ్జల లేకపోవడంతో చాలామందికి చాలా అనుమానాలొచ్చాయి కానీ, ఆయన ఇప్పుడు సడన్ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇటీవల పొలిటికల్ అఫైర్స్ కమిటీ నాయకత్వం కూడా సజ్జలకే జగన్ అప్పగించడం మరో విశేషం. దీంతో జగన్ వద్ద ఆయన ప్రయారిటీ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది.అధికారంలో ఉన్నప్పుడు సకల శాఖల మంత్రి అనే అపవాదు మోశారు సజ్జల. పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామందికి ఆయన టార్గెట్ అయ్యారు. కొందరు బయటపడి మాట్లాడేశారు, మరికొందరు సైలెంట్ గా ఉన్నారు. ఇంకొందరు ఏకంగా పార్టీ నుంచి బయటకొచ్చేసి కోటరీ అంటూ కేకలు వేశారు, కానీ ఫలితం లేదు. జగన్ మాత్రం సజ్జలపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. పార్టీ వ్యవహారాల్లో ఆయనకు పెద్దపీట వేశారు. ఇక తాజాగా బీసీ మీటింగ్ కూడా సజ్జల నేతృత్వంలోనే జరిగింది.వైసీపీ బీసీ సెల్ మీటింగ్ కి మాజీ మంత్రులు జోగి రమేష్, ధర్మాన కృష్ణదాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ సహా అన్ని జిల్లాలనుంచి బీసీ నేతలు హాజరయ్యారు. అయితే కీలక ఉపన్యాయం మాత్రం సజ్జలదే. బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అనే విషయాన్ని జగన్ నిరూపించారని అన్నారు సజ్జల. వైసీపీ నేతలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. గతంలో కంటే మెరుగ్గా పూర్తిస్థాయి కమిటీలను ఈసారి నియమించుకుందామని అన్నారాయన. విశాఖలో బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి తప్పించారని విమర్శించారు.అంతా బాగానే ఉంది కానీ సజ్జల రీఎంట్రీ కోసం బీసీ మీటింగ్ ని ఎంచుకోవడం హాస్యాస్పదం అంటున్నారు టీడీపీ నేతలు. బీసీ పార్టీ అంటే టీడీపీయేనని, బీసీలకు అవకాశాలిచ్చి, నేతలుగా ఎదిగే తోడ్పాటునిచ్చింది, ఇస్తోంది కూడా టీడీపీయేనని చెప్పారు. బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని వారు కౌంటర్లిచ్చారు.

## గూడూరు సమీపం లో జాతీయ రహదారిపై ఆగివున్న లారీని వెనకనుండి ఢీ కొట్టిన మరో లారీ

తిరుపతి,సోమవారం తెల్లవారుజాము ఉదయం నాలుగున్నర గంటలకు జాతీయ రహదారి పై చిల్లకూరు జంక్షన్ కి దగ్గర్లో నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్లే మార్గంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరొక లారీ ఢీకొట్టింది. దాంతో, ఆగి ఉన్న లారీ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది, ఈ ఘటన లో వెనక నుండి గుద్దిన లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ ని బయటకు తీసి గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. రోడ్డుపై బోల్తా పడిన లారీని పక్కకు జరిపి ట్రాఫిక్ పునరుద్ధరించారు.

## చెట్టును ఢీ కొన్న కారు..

**ఒకరు మృతి, ఆరుగురుకి గాయాలు**

చిత్తూరు,చెట్టును కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఆరుగురికి గాయాలయ్యాయి. ఘటన రామకుప్పం మండలం జల్ది గాని పల్లె సమీపంలో జరిగింది. సోమవారం తెల్లవారి జామున మదనపల్లి వాసులు విహారయాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడమే కారణంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఆరుగురిని 108 లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రామకుప్పం ఎస్సై మోహన్ ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## కావ్య పాప.. అత్యాశకు పోయి వజ్రాల్లాంటి ఆటగాళ్లను వదిలేసావ్!

"బంగారం కోసం వెతుకుతూ వజ్రం కోల్పోయాం" ఈ సామెత సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్‌కు సరిగ్గా సరిపోతుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్ల ప్రదర్శన చూసిన తర్వాత ప్రతీ అభిమానికి ఇదే అభిప్రాయం కలుగుతోంది. గతేడాది అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తృటిలో టైటిల్ చేజార్చుకుంది. టైటిల్ గెలవకపోయినా.. ఆరెంజ్ ఆర్మీ ఆట తీరు అభిమానులను ఆకట్టుకుంది. దాంతో సన్‌రైజర్స్‌కు గతంలో లేని విధంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది.ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు గత కోర్ టీమ్‌ను రిటైన్ చేసుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆక్షన్‌లో కోట్లు కుమ్మరించి స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసింది. దాంతో ఆన్ పేపర్ చాలా బలంగా కనిపించింది.



ఎంతలా అంటే.. కప్ గెలవడం ఖాయమని అందరూ చెప్పుకనేంత. అందరి అంచనాలకు తగ్గట్లుగానే తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోర్ చేసి ఘన విజయాన్నందుకుంది. దాంతో ఈ సారి టైటిల్ సన్‌రైజర్స్‌దేనని ఫ్యాన్స్ హడావుడి చేశారు.కాటేరమ్మ కొడుకులు అంటూ సోషల్ మీడియా వేదికగా రచ్చ లేపారు. కానీ రెండో మ్యాచ్‌కే ఆరెంజ్ ఆర్మీ అసలు స్వరూపం బయట పడింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా జట్టు పరిస్థితి మారిపోయింది. చెత్త బ్యాటింగ్, పేలవ బౌలింగ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా 4 మ్యాచ్‌ల్లో ఓడింది. కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసిన ఇషాన్ కిషన్, మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్ దారుణంగా విఫలమయ్యారు. షమీ, హర్షల్ పటేల్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసి భువనేశ్వర్ కుమార్, మార్కో యాన్సెన్ ప్రత్యర్థి జట్ల తరఫున దుమ్మురేపుతున్నారు.ఐపీఎల్ 2014 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ వరకు మొత్తం 11 ఏళ్ల పాటు ఆరెంజ్ ఆర్మీకి ప్రాతినిథ్యం వహించిన భువనేశ్వర్ కుమార్‌ను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకోలేదు. వేలంలోనూ అతన్ని కొనుగోలు ప్రయత్నం చేయలేదు. దాంతో అతన్ని ఆర్‌సీబీ కొనుగోలు చేసింది. స్వింగ్ కింగ్ అయిన భువీ.. ఈ సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడి 8 వికెట్లు తీసాడు. అతని ఎకానమీ 7.73 కావడం విశేషం. గతేడాది భువీ 16 మ్యాచ్‌లు ఆడి 9.35 ఎకానమితో 11 వికెట్లు తీసాడు.డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ అయిన భువీ.. సన్‌రైజర్స్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. కానీ అతన్ని కాదని షమీని తీసుకున్న సన్‌రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. ఇప్పటి వరకు 7 మ్యాచ్‌లు ఆడిన షమీ.. 10.88 ఎకామితో 5 వికెట్లే తీసాడు. ధారళంగా పరుగులిస్తూ జట్టు ఓటమికి కారణమవుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌కు వెళ్లిన మార్కో యాన్సెన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్నాడు. ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన మార్కో యాన్సెన్ 9.24 ఎకానమితో 8 వికెట్లు తీసాడు. బ్యాటింగ్‌లో 34 సగటుతో 68 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ వదిలేసిన అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, వాషింగ్టన్ సుందర్, వానిందు హసరంగాలు కూడా సత్తా చాటుతున్నారు.

## అప్పుడు స్టేడియంలోకి రానివ్వలేదు.. రోహిత్ శర్మ భావోద్వేగం!

తన చిన్నతనంలో వాంఖడే స్టేడియంలోకి అనుమతివ్వలేదని, ఇప్పుడు తన పేరిటే స్టేడియంలో స్టాండ్ ఏర్పాటు చేశారని టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మ తెలిపాడు. తన పేరిట స్టాండ్ ఏర్పాటు చేశారనే విషయం తెలిసాక.. తన నోట మాట రాలేదని, ఎలా రియాక్టవ్వాలో కూడా తెలియలేదని రోహిత్ శర్మ భావోద్వేగానికి గురయ్యాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ(45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో సీఎస్‌కేను చిత్తు చేసింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తన స్టాండ్‌వైపే ఓ భారీ సిక్సర్ కొట్టాడు. మ్యాచ్ అనంతరం ఈ విషయాన్ని రోహిత్ శర్మ ముందు హోస్ట్ ప్రస్తావించగా.. తాను అంతగా గుర్తించలేదన్నాడు. బ్యాటింగ్ చేసే సమయంలో తన పేరిట ఉన్న స్టాండ్ కనిపించలేదన్నాడు. అయితే తన పేరిట స్టాండ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపాడు.'కుర్రాడిగా ఈ మైదానాకి వచ్చి ఆటను ఆస్వాదించిన నాకు.. నా పేరిట స్టాండ్ పెట్టడం.. ఆ స్టాండ్ వైపు సిక్స్ కొట్టడం మాటల్లో చెప్పలేని అనుభూతినిచ్చింది. నా చిన్నతనంలో స్టేడియంలోకి రాకుండా అడ్డుకున్నారు. కానీ ఇప్పుడు నా పేరిటే ఓ స్టాండ్ ఏర్పాటు చేశారు. ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. నా పేరిట ఓ స్టాండ్ పెట్టడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ విషయం తెలిసిన తర్వాత ఎలా రియాక్ట్ అవ్వాలో కూడా నాకు తెలియలేదు. వాంఖడే స్టేడియంలోనే నేను ఆటగాడిగా ఎదిగాను.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.




## అయ్యర్, ఇషాన్‌కు చోటు.. ఆ తెలుగోడిపై వేటు!

టీమిండియా ఆటగాళ్ల వేతనాలకు సంబంధించిన వార్షిక( 2024-25) కాంట్రాక్టులను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. ఈ సారి 34 మంది ఆటగాళ్లకు సెంట్రల్ కాంట్రాక్టుల్లో చోటు దక్కగా.. ఆ వివరాలను బీసీసీఐ సోమవారం అధికారికంగా వెల్లడించింది. గతేడాది బీసీసీఐ ఆగ్రహానికి గురై సెంట్రల్ కాంట్రాక్ట్‌లు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ తిరిగి కాంట్రాక్ట్‌ల్లో చోటు దక్కించుకున్నారు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌కు గ్రేడ్ బీ కాంట్రాక్ట్ దక్కగా.. ఇషాన్ కిషన్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్ట్ లభించింది. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి గ్రేడ్ సీ కాంట్రాక్ట్ వరించింది. టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ తన గ్రేడ్ ఏ కాంట్రాక్ట్‌ను నిలబెట్టుకున్నాడు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఏ ప్లస్ గ్రేడ్ రిటైన్ చేసుకున్నారు. కోహ్లీ, రోహిత్, జడేజా అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికినా.. వారికి ఏ ప్లస్ గ్రేడ్ కాంట్రాక్ట్ ఇవ్వడం గమనార్హం. రెగ్యూలర్‌గా మూడు ఫార్మాట్లు ఆడే ఆటగాళ్లకు మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ కాంట్రాక్ట్ ఇస్తారు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అశ్విన్.. కాంట్రాక్ట్ పునరుద్దరించలేదు. తెలుగు తేజం కేఎస్ భరత్, జితేశ్ శర్మ కాంట్రాక్ట్‌ల్లో చోటు కోల్పోయారు. నిర్దేశిత సమయంలో మూడు టెస్ట్‌లు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడిన ఆటగాళ్లకు ఆటోమెటిక్‌గా గ్రేడ్ సీ కాంట్రాక్ట్ దక్కుతుందని గతేడాది బీసీసీఐ ప్రకటించింది. జాబ్ కింగ్స్‌కు బిగ్ షాక్.. టోర్నమెంట్ నుంచి కీలక ప్లేయర్ ఔట్!"ఎఖఒ 2025: పంజాబ్ కింగ్స్‌కు బిగ్ షాక్.. టోర్నమెంట్ నుంచి కీలక ప్లేయర్ ఔట్!"

గ్రేడ్ ం+: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా.

గ్రేడ్ ం: మహమ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభమన్ గిల్, హార్దిక్ పాండ్యా, మహమ్మద్ షమీ, రిషభ్ పంత్.

గ్రేడ్ ః: సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్.



కోహ్లీ గెలుపు గర్వం - శ్రేయస్ అయ్యర్‌తో గొడవ!వీడియో వైరల్ "ఖీఅః ఞా ఖఃఞ: కోహ్లీ గెలుపు గర్వం - శ్రేయస్ అయ్యర్‌తో గొడవ!వీడియో వైరల్

"గ్రేడ్ అ: రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పాటిదార్, ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.

## ఫామ్ అందుకున్న రోహిత్.. పొట్టి క్రికెట్‌లో రికార్డులు గల్లంతు




ముంబై ఇండియన్స్ ఓపెనర్ రోహిత్ శర్మ వాంఖడేలో దుమ్మురేపాడు. ఫామ్ అందుకున్న అతడు అజేయంగా జట్టును గెలిపించాడు ఆదివారం రాత్రి చెన్నై సూపర్ కింగ్స్‌పై అర్ధ శతకంతో చెలరేగిన హిట్‌మ్యాన్ పలు రికార్డులు బద్ధలు కొట్టాడు. ఫుల్‌షాట్లతో విరుచుకుపడిన మాజీ కెప్టెన్ ? సీఎస్కేపై 9వ హాఫ్ సెంచరీ సాధించాడు. తద్వారా చెన్నైపై అత్యధిక 50 ప్లస్ స్కోర్ చేసిన నాలుగో ఆటగాడిగా రోహిత్ రికార్డు నెలకొల్పాడు. అతడికంటే ముందు శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ, డేవిడ్ వార్నర్‌లు చెన్నై మీద తొమ్మిదేసి అర్ధ శతకాలు బాదారు.ఇదే క్రమంలో రోహిత్ మరో ఘనత సాధించాడు. ఒక దేశంలో ఆడిన టీ30ల్లో అత్యధిక సిక్సర్ల వీరుడిగా నిలిచి వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్(అష్ట్రతీతిబ ఉజీఎశ్రీవ) పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టాడు. సీఎస్కే పేసర్ జేమీ ఓవర్టన్ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన హిట్‌మ్యాన్ పొట్టి ఫార్మాట్‌లో 358వ సిక్సర్ నమోదు చేశాడు. దాంతో, 357 సిక్సర్లతో ఉన్న గేల్‌ను వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం టీమిండియా క్రికెటర్లలో విరాట్ కోహ్లీ మాత్రమే 325 సిక్సర్లతో రోహిత్‌కు సమీపంలో ఉన్నాడు.

టీ20ల్లో సిక్సర్ల వీరులు

1. రోహిత్ శర్మ(భారత్‌లో) ? 360
2. క్రిస్ గేల్ ? (భారత్‌లో) ? 357
3. విరాట్ కోహ్లీ ? (భారత్‌లో) ? 325
4. ఎంఎస్ ధోనీ ? (భారత్‌లో) ? 286
5. కీరన్ పొలార్డ్ ? (వెస్టిండీస్‌లో) ? 276

వాంఖడేలో చెన్నై సూపర్ కింగ్స్ నిర్దేశించిన 174 పరుగుల ఛేదనలో రోహిత్ శర్మ జూలు విదిల్చాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా ఆడిన అతడు బౌండరీలతో విధ్వంసం సృష్టించాడు. సూర్యకుమార్ యాదవ్(68 నాటౌట్)తో కలిసి రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రోహిత్ 18వ ఎడిషన్‌లో తొలి అర్ధ శతకం సాధించాడు. సీఎస్కే బౌలర్లను ఉతికారేసిన హిట్‌మ్యాన్ 76 పరుగులతో నాటౌట్‌లో నిలిచి ముంబైకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాడు.

## టాప్ గ్రేడ్‌లో రోహిత్, విరాట్.. బీసీసీఐ కాంట్రాక్టు జాబితాలోకి అయ్యర్, ఇషాన్




న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను బీసీసీఐ ఇవాళ రిలీజ్ చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టాప్ కేటగిరీని రిటేన్ చేసుకున్నారు. 34 మందితో కూడిన కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ విడుదల చేసింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషణ కూడా కాంట్రాక్టు జాబితాలో ఉన్నారు.ం+ గ్రేడ్ క్యాటగిరీలో మొత్తం నలుగురు క్రికెట్లు ఉన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఆ లిస్టులో ఉన్నారు. ం+ గ్రేడ్ ఆటగాళ్లకు రిటేన్ ఫీజు 7 కోట్లు చెల్లించనున్నారు. ఇక ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో హీరోగా నిలిచిన శ్రేయాస్ అయ్యర్.. మళ్లీ కాంట్రాక్టు జాబితాలో చోటు సంపాదించారు. అయితే అతనికి గ్రూపు బీలో స్థానం కల్పించారు. ఆ గ్రూపు ఆటగాళ్లకు మూడు కోట్లు చెల్లించనున్నారు. గత ఏడాది అయ్యర్‌ను కాంట్రాక్టు లిస్టును తొలగించారు.ఐపీఎల్ కోసం స్వదేశీ క్రికెట్‌ను ఆడకపోవడం వల్ల గత ఏడాది అయ్యర్‌ఙు ఆ జాబితా నుంచి తప్పించారు. ముంబై బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా గత ఏడాది ఇదే సమస్యను ఎదుర్కొన్నాడు. అయితే ఈ సారి అతనికి గ్రూపు సీ కేటగిరీలో చోటు కల్పించారు. గ్రూపు సీ క్యాటగిరీలో ఆటగాళ్లు కాంట్రాక్టు కింద కోటి ఇవ్వనున్నారు. గత ఏడాది గ్రూపు ఏ లో ఉన్న రిషబ్ పంత్ ఈసారి గ్రూపు ఏ కేటగిరీ లో చోటు దక్కించుకున్నాడు. రిటైర్ అయిన అశ్విన్ స్థానంలో పంత్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. కేటగిరీ ఏ లో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి 5 కోట్లు ఇస్తారు.కేటగిరీ సీ లో అత్యధికంగా 19 మంది క్రికెటర్లు ఉన్నారు. ఆ కేటగిరీలో కొత్తగా చేరిన వారిలో హర్షిత్ రాణా, వరున్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## 'దాదా' కొత్త ఇన్నింగ్స్ - ఐపీఎల్ కన్నా 5 రెట్లు జీతం ఎక్కువ!

ప్రపంచ క్రికెట్‌లో దాదా కేవలం పేరు మాత్రమే కాదు. ఏ ఆటగాడు మ్యాచ్ లేని ఫియర్‌లెస్ లీడర్‌షిప్‌కు నిదర్శనం. తన దూకుడుతనంతో ఒకప్పుడు ఆటగాడిగా దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టు సారథిగా అదరగొట్టాడు. బీసీసీఐ అధ్యక్షుడిగా సేవలు అందించాడు. అయితే ప్రస్తుతం క్రికెట్ కు కాస్త దూరంగా ఉంటోన్న గంగూలీ.. ప్రస్తుతం కెమెరా ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. తాజాగా దీనికి సంబంధించిన వివరాలు బయటకు వచ్చాయి.గంగూలీ ఓ టెలివిజన్ షోతో బుల్లితెరపై గ్రాండ్ గా రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. హోస్ట్ గా మళ్లీ టీవీ కెరీర్ ప్రారంభించనున్నాడు. స్టార్ జల్సా అనే టీవీ ఛానల్ తో 4 సంవత్సరాలకు గానూ భారీ డీల్ కుదుర్చుకున్నాడు. ఈ ఒప్పందం విలువ దాదాపు రూ.125 కోట్లు అని అంచనా. ఈ ఒప్పందంలో రెండు షోలకు గంగూలీ వర్క్ చేయనున్నాడు. అందులో ఒకటి బిగ్ బాస్ బంగ్లా కాగా, మరొకటి క్విజ్ షో. ఈ రెండు 2026 జులై నుంచి ప్రసారం కానున్నాయి. హై ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో వీటిని చిత్రీకరిస్తున్నారు. ఈ షోలకు సంబంధించిన ప్రొడక్షన్ వర్క్ 2025 జులై నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా, ఇప్పటికే గంగూలీ జీ బంగ్లాలో దాదాగిరి అనే షోకు హోస్ట్ గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆ షోకు వీడ్కోలు పలికి ఇప్పుడు కొత్త ఛానల్ టీవీతో డీల్ కుదుర్చుకన్నాడు గంగూలీ.ఈ సందర్భంగా సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "ప్రజలతో కనెక్ట్ అవ్వడానికి టెలివిజన్ ఎప్పుడూ నాకు ఓ ప్రత్యేకమైన, అద్భుతమైన వేదికగా నిలిచింది. ఇప్పుడు స్టార్ జల్సాతో కలిసి నాన్-ఫిక్షన్ కార్యక్రమాల ద్వారా కథల్ని చెప్పడానికి, కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. వినోదం, మేధాసంపత్తికి ప్రాధాన్యమిచ్చేలా రెండు ప్రత్యేకమైన షోలకు హోస్ట్ చేయడానికి సిద్ధమవ్వడం ఎంతో థ్రిల్లింగ్ గా ఉంది.

# పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చుతున్నారా.. ఒక్కసారి ఇవి తెలుసుకోండి.



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం.. నెయ్యిలోని పోషక విలువలు: నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ ం, విటమిన్ ఆ, విటమిన్ ఇ మరియు విటమిన్ ఐ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ ం కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ ఆ ఎముకల ఆరోగ్యానికి మరియు కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ ఇ ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ ఐ రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. నూతన ఈవో, ఏఈవో - ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?” పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు: నెయ్యిలో ఉండే ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ ం, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది , ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ ఆ ఎముకలను బలంగా చేయడానికి , కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు , కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ “నేటినుండి వీరింటికి ధనలక్ష్మి.. దండోరా వేసి చెప్పిన గజకేసరి రాజయోగం” పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి? పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలపి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చరిత్రలో చీకటి రోజు: పాపం మూట గట్టుకున్నారు” నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం , ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి. అపోహ లు-వాస్తవాలు: నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మరియు సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం. ఏదైనా సందేహం ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!

చాలామంది జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినకూడదు అని చెప్తూ ఉంటారు. మరి కొంతమంది జ్వరం వచ్చినప్పుడు చికెన్ తిన్నా ఏమీ కాదని, ఎలాంటి అనుమానాలు లేకుండా చికెన్ తినవచ్చునని చెబుతూ ఉంటారు. అయితే అసలు జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినొచ్చా? జ్వరంతో బాధపడుతున్న సమయంలో తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలా? వైద్యులు ఏం చెబుతున్నారు? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జ్వరం వస్తే నాన్ వెజ్ తినొచ్చా ? జ్వరంతో బాధపడుతున్న సమయంలో నాన్ వెజ్ ఆహారాల జోలికి వెళ్ళకూడదు. చికెన్, మటన్ వంటి వాటికి దూరంగా ఉండాలని




చాలామంది చెబుతూ ఉంటారు, ఇక వైద్యులు కూడా జ్వరం వచ్చిన సమయంలో ఈజీగా డైజెస్ట్ అయ్యే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. సాధారణంగా జ్వరం వచ్చిన సమయంలో మన శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గిపోతుంది, జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట “సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.” నాన్ వెజ్ తింటే ఈ సమస్యలకు ఛాన్స్ అందుకే వైద్యులు నాన్ వెజ్ ఆహారాల కంటే సులభంగా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలని సూచిస్తారు. ఇక జ్వరం వచ్చిన సమయంలో మాంసాహారాన్ని తీసుకుంటే లివర్ పని తీరు మందగిస్తుంది. దీంతో జాండీస్ అయ్యే అవకాశం కూడా ఉంది. అందుకే జ్వరం వచ్చిన సమయంలో పచ్చ కామెర్ల సమస్య రాకుండా ఉండడం కోసం మాంసాహారాన్ని తీసుకోకుండా ఉంటేనే మంచిదని వైద్యులు చెబుతారు. చికెన్ తినొచ్చు కానీ... అలా తింటే ప్రమాదం మాంసాహారం మాత్రమే కాదు ఆయిల్ తో కూడిన కొన్ని రకాల ఆహారాలను కూడా తీసుకోకూడదు. త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాలను తినడం వల్ల అవి త్వరగా జీర్ణమై శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇక నాన్ వెజ్ లో చికెన్ తినడం సురక్షితమే అయినప్పటికీ విపరీతంగా మసాలాలు దట్టించి చేసిన నాన్ వెజ్ కూరలు మంచిది కాదని అవి జ్వరం వచ్చిన సమయంలో ఆరోగ్యానికి మరింత హాని చేస్తాయని చెబుతున్నారు. ఇలా చికెన్ తింటే పర్లేదు.. కానీ జాగ్రత్త అయితే ఒకవేళ తినాలి అనుకుంటే చికెన్ ను ఉడికించుకొని సూపు లాగా చేసుకుని తాగితే మంచిది. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలా కాకుండా కూరల లాగా వండుకొని తినడం బాగా మసాలాలు వేసి వండుకొని తినడం జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు నాన్ వెజ్ తినకుండా ఉంటేనే మంచిది.

# సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.

కొంతమంది జన్యుపరంగా సన్నగా ఉంటారు. మరికొందరికి పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, అధిక శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు (థైరాయిడ్, మధుమేహం) మొదలైన కారణాల వల్ల బరువు తక్కువగా ఉండవచ్చు. అయితే సన్నగా ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కేవలం కేలరీలు పెంచడం మాత్రమే కాకుండా, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా బరువు పెరగవచ్చు. సన్నగా ఉన్నవారు బరువు పెరగడానికి తీసుకోవలసిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. బరువు పెరగడానికి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత: బరువు పెరగాలంటే కేలరీలు ఎక్కువగా తీసుకోవాలి అనేది నిజం. కానీ, ఆ కేలరీలు జంక్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల నుండి కాకుండా పోషకమైన ఆహారాల నుండి రావాలి. పోషకమైన ఆహారం కండరాల నిర్మాణం, ఎముకల బలం , మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ంశ్రీబనీ ఖీవజీట “చలికాలంలో కళ్లమ్మట నీళ్లు కారుతుంటే ఇది తెలుసుకోండి” తినవలసిన ఆహారాలు: పాల ఉత్పత్తులు: పాలు ప్రోటీన్, కాల్షియం , విటమిన్ డి లకు గొప్ప వనరు. పెరుగు, చీజ్ , పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా బరువు పెరగడానికి సహాయపడతాయి. పాలలో కేలరీలు , పోషకాలు అధికంగా ఉంటాయి. “రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి!” గుడ్లు: గుడ్లు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా ఉంటాయి. గుడ్లను ఉడకబెట్టి లేదా ఆమ్లెట్‌గా తీసుకోవచ్చు. వెనుక : మాంసం ప్రోటీన్ , ఐరన్‌కు మంచి వనరు. చికెన్ , చేపలు మటన్ కంటే తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి. మాంసాహారులు బరువు పెరగడానికి వీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. పప్పులు , కాయధాన్యాలు: పప్పులు , కాయధాన్యాలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలకు మంచి వనరులు. రాజ్మా, శనగలు, పెసలు వంటివి బరువు పెరగడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?” నట్స్ , సీడ్స్ : నట్స్ , సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ , ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా లేదా మీ భోజనానికి జోడించవచ్చు. బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, అవిసె గింజలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. పండ్లు : పండ్లలో విటమిన్లు, ఖనిజాలు ,ఫైబర్ ఉంటాయి. అరటిపండులో కేలరీలు అధికంగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కూరగాయలు : కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు , ఫైబర్ ఉంటాయి. బంగాళాదుంపలు, చిలగడదుంపలు కార్బోహైడ్రేట్‌లకు మంచి వనరులు. తృణధాన్యాలు : తృణధాన్యాలు కార్బోహైడ్రేట్లు , ఫైబర్‌కు మంచి వనరులు. బ్రౌన్ రైస్, ఓట్స్ , హోల్ వీట్ బ్రెడ్ వంటివి ఆరోగ్యకరమైన ఎంపికలు.


# మూత్రం వస్తున్నా ఆపుకుంటున్నారా.. అయితే మీ కిడ్నీలు ఎంత డేంజర్‌లో పడతాయో తెలుసా?



మూత్రం వస్తున్నా ఆపుకుంటే కలిగే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చాలా మందికి ఏదో ఒక సందర్భంలో ఈ అనుభవం ఎదురై ఉంటుంది. ప్రయాణాల్లో ఉన్నప్పుడు, మీటింగ్‌లో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణం చేత మూత్రాన్ని ఆపుకోవడం అనివార్యం కావచ్చు. కానీ ఇది తరచుగా జరిగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.మూత్రం ఎలా తయారవుతుంది?మన శరీరంలోని కిడ్నీలు రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు నీటిని మూత్రంగా మారుస్తాయి. ఈ మూత్రం మూత్రాశయంలో నిల్వ చేయబడుతుంది. మూత్రాశయం నిండినప్పుడు, మెదడుకు సంకేతాలు వెళ్తాయి, అప్పుడు మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలుగుతుంది.రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి! మూత్రాన్ని ఆపుకుంటే కలిగే తక్షణ సమస్యలు:మూత్రాశయం నిండినప్పుడు కడుపులో నొప్పి కలుగుతుంది. మూత్రాశయం నిండినప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట కలగవచ్చు. ఇది ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకుంటే, తరువాత మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా మంట కలుగుతుంది.”జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!”మూత్రాన్ని తరచుగా ఆపుకుంటే కలిగే దీర్ఘకాలిక సమస్యలు:యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (ఞఎ): మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే బ్యాక్టీరియా మూత్రాశయంలో వృద్ధి చెందుతుంది, దీనివల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీని వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట వచ్చే అవకాశం ఉంది. తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కిడ్నీలో రాళ్లు: మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. మూత్రంలో ఉండే ఖనిజాలు స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. చాలా అరుదైన సందర్భాల్లో, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల కిడ్నీల పనితీరు కూడా దెబ్బతినవచ్చు.’’శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!”మూత్రాశయం బలహీనపడటం: తరచుగా మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రాశయం యొక్క కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల మూత్రాన్ని నియంత్రించడం కష్టమవుతుంది. కొన్నిసార్లు, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రం ఆపుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు.మహిళల్లో ఎక్కువ ప్రమాదం:పురుషులతో పోలిస్తే మహిళల్లో ఞఎ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి కారణం మహిళల యూరెత్రా (మూత్ర నాళం) పురుషుల యూరెత్రా కంటే పొట్టిగా ఉండటం. దీనివల్ల బ్యాక్టీరియా మూత్రాశయంలోకి సులభంగా చేరుతుంది.ఎంతసేపు ఆపుకోవచ్చు?సాధారణంగా, ఆరోగ్యకరమైన వ్యక్తి కొన్ని గంటల వరకు మూత్రాన్ని ఆపుకోగలడు. కానీ ఇది వ్యక్తి యొక్క శరీరం, తీసుకునే నీటి పరిమాణం, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయండి. రోజుకు తగినంత నీరు త్రాగండి. కెఫైన్ , ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.మూత్రాన్ని ఆపుకోవడం ఒక సాధారణ విషయంగా అనిపించవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి, మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయడం చాలా ముఖ్యం. తరచుగా ఞఎ వస్తున్నా, మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట ఉన్నా, మూత్రం ఆపుకోలేకపోతే. కడుపులో లేదా వెన్నులో నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చలిగా ఉందని అతిగా కాఫీ తాగుతున్నారా? డేంజర్ జోన్లో పడ్డట్టే!

అసలే చలికాలం. చలి తీవ్రతను తట్టుకోవడానికి చాలామంది విపరీతంగా కాఫీలు, టీలు తాగుతూ ఉంటారు. వణికించే చలిలో వేడివేడిగా ఉండే కాఫీ తాగితే ఆ మజాయే వేరు అని ఫీల్ అవుతూ ఉంటారు. అయితే కాఫీ తాగడం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ, అతిగా తాగితే మాత్రం అనారోగ్యాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. కాఫీ ఎక్కువ తాగితే ఏం జరుగుతుంది? అధికంగా కాఫీ తాగితే ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అధికంగా కాఫీ తాగితే కొన్ని రకాల సమస్యలు శరీరంలో వస్తాయి. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ అవుతుంది. కాఫీ అధికంగా తాగే వారిలో ఛాతిలో మంట వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?” కాఫీ ఎక్కువ తాగితే దుష్ప్రభావాలు అధికంగా కాఫీ తాగడం మన జీర్ణవ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కాఫీలో ఉండే కెఫెన్ జీర్ణాశయంలో అధికంగా ఆమ్లాలు ఉత్పత్తి అయ్యేలా చేసి ఎసిడిటీ బారిన పడేస్తుంది. దీని కారణంగా ఛాతీలో అసౌకర్యం కలుగుతుంది. కెఫిన్ శరీరంలో అధికంగా చేరితే రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. కాఫీ తాగే వారు అధికంగా తాగకుండా ఉంటేనే మంచిది. హైబీపీ ఉన్నవారు ఎక్కువగా కాఫీ తాగుతున్నారా? హై బీపీ ఉన్నవారు ఎక్కువసార్లు కాఫీ తాగితే రక్తపోటు సమస్య పెరిగి దాని కారణంగా శరీరం పైన ప్రతికూల ప్రభావాలు వస్తాయి. ఇక అంతే కాదు మనం తినే ఆహారంలోని కాల్షియాన్ని మన శరీరం గ్రహించకుండా కెఫిన్ అడ్డుకుంటుంది. కాఫీ తాగిన తర్వాత గంటలోనే రక్తంలో కెఫీన్, అధికంగా చేరుతుంది. ఆ తర్వాత ఆరు గంటల పాటు మన రక్తంలోనే కెఫిన్ స్థాయిలు ఉంటాయి. కాఫీతో నిద్రలేమి సమస్య, డయాబెటిస్ రిస్క్ కాఫీ ని అధికంగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య అంతేకాదు డయాబెటిస్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో అధికంగా కెఫిన్ చేరకుండా ఉండాలంటే కాఫీని ఎక్కువ తాగకుండా ఉండాలి. ఎవరైనా కాఫీ తాగాలనుకుంటే రోజుకు రెండు కప్పుల కన్నా ఎక్కువ కాఫీ తాగకుండా ఉండడమే మంచిది.





# సినిమా




## మర్దానీ 3 టార్గెట్ ఫిక్స్.. ఈసారి మరింత పవర్ఫుల్



ఇండియన్ సినిమా లో ఇప్పటివరకు వచ్చిన సోలో లేడీ పోలీస్ ఫ్రాంచైజీల్లో మర్దానీ సిరీస్ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ సిరీస్ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి రాణీ ముఖర్జీ పోషించిన శివాని శివాజీ రాయ్ పాత్ర ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయింది. ఇప్పుడు ఆమె మరోసారి అదే పాత్రలో తిరిగి వస్తున్నందుకు మంచి క్రేజ్ కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2026 ఫిబ్రవరి 27న విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ తేదీకి సమీపంలో హోళీ పండగ ఉండడం విశేషం. హోళీ అనేది మంచిని ప్రోత్సహిస్తూ చెడును తుడిచిపెట్టే పండగగా భావిస్తారు. ఈ నేపథ్యాన్ని బట్టి చూస్తే, మర్దానీ 3లో కూడా మంచి లబ చెడు అనే కాన్సెప్ట్ స్పష్టంగా ఉండబోతోంది. ఈ సిరీస్‌లో శివాని పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా, యాక్షన్ ఎలిమెంట్స్ తో కనిపిస్తుందట. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌లో రాణీ ముఖర్జీ గన్ తో యాక్షన్ మూడ్‌లో కనిపించడంతో అభిమానులలో బజ్ మరింత పెరిగింది. ఇక మూవీ హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోందని మేకర్స్ తెలిపారు. శత్రువులపై యుద్ధం చేసే శివాని పాత్రలో ఆమె మరింత బలంగా కనిపించబోతోందని స్పష్టం అవుతోంది. మర్దానీ మొదటి రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. ఒకవైపు క్రిటికల్ గా ప్రశంసలు పొందిన ఈ సిరీస్.. మరోవైపు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి కలెక్షన్లు సాధించింది. ఇప్పుడు మూడో భాగంపై కూడా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈసారి కథ మరింత పవర్ఫుల్ గా ఉండబోతోందనే టాక్ వినిపిస్తోంది. రాణీ పాత్ర ఈసారి ఎలాంటి కేసుని ఛేదించనుంది? ఆమెను ఎదుర్కొనే నెగటివ్ ఫోర్స్ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ లభించింది. అభిమానులు మాత్రమే కాదు, సినీ విశ్లేషకులు కూడా ఈ మూవీపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లేడి ఓరియెంటెడ్ సినిమాలు ఇటీవల మంచి ఆదరణ పొందుతున్న నేపథ్యంలో మర్దానీ 3 కూడా విజయవంతమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో రాణీ చేసిన పెర్ఫార్మెన్స్ ఈ సినిమా హైలైట్‌గా నిలవనుంది.

## ఇండస్ట్రీలో క్రేజీ డాటర్ అండ్ మదర్!



: తెలుగమ్మాయి శ్రీలీల చలాకీతనం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ స్క్రీన్ పైనే కాదు..ఆఫ్ ది స్క్రీన్ లోనూ అమ్మడు అంతే యాక్టివ్ గా..చలాకీగా ఉంటుంది. నలుగురిలో ఇట్టే కలిసిపోతుంది. తానో హీరోయిన్ అనే భావన ఎక్కడా చూపించదు. చిన్న పిల్లలు కనిపిస్తే తాను చిన్న పిల్లలా మారిపోతుంది. తోటి నటీను టులపై సరదాగా జోకులేస్తుంది. తనపై ఎవరు జోకులేసిని వాటిని అంతే సరదాగా తీసుకుంటుంది.. మరి మామ్ తో శ్రీలీల ఎలా ఉంటుందంటే? అమ్మ అంటే చాలా భయమని ఇప్పటికే రివీల్ చేసింది. చిన్నప్పటి నుంచి ఇప్పటివరకూ అదే భయాన్ని కంటున్యూ చేస్తుందని చెప్పుకొచ్చింది. కానీ ఎంత గారం? అన్నది మాత్రం చెప్పలేదుగా. అందుకు సాక్షమే ఈ వీడియో. ఇదిగో ఇక్కడిలో కూతురుకు గారాబంగా పాయసం తినిపిస్తూ కుమార్తెపై ప్రేమను చాటుకుంది. ఆ సమయంలో శ్రీలీల అమ్మను ఆటపట్టిస్తూ మరీ పాయసం తింటుంది. మమ్మి స్పూన్ నోటి దగ్గర పెడితే కూతురు మూతి అటు ఇటు తిప్పుతు మారాం చేస్తుంది. హీరోయిన్- హీరోయిన్ తల్లికి సంబంధించి ఇలాంటి వీడియో బయటకు రావడం ఇదే తొలిసారి. సాధారణంగా హీరోయిన్ షూటింగ్ కి వచ్చిందంటే వెంట వాళ్ల అమ్మలు కూడా ఉంటారు. కుమార్తెకు సంబంధించిన కొన్ని పనుల్లో మామ్ లు కల్పించుకుంటారు. కానీ ఇలా స్పూన్ తో తినిపించడం..మారాం చేయడం వంటివి వెరీ రేర్. ఈ విషయంలో శ్రీలీల- అండ్ మదర్ క్రేజీగా ఉన్నారు. మామ్ ఎంత దండించినా? కూతురంటే ఎంత ప్రేమ అనడానికి ఈ ఒక్క సాక్ష్యం చాలు. శ్రీలీల మమ్మి కూడా ఈ మధ్య కాలంలో ఆమె నటించిన సినిమా ఈవెంట్లలలో తరుచూ కనిపిస్తోన్న సంగతి తెలిసిందే.

## వాళ్లు ఇకపై నోళ్లు మూసుకుంటారా?

తమిళ్ స్టార్ కపుల్ సూర్య, జ్యోతిక మధ్య గొడవలు, అందుకే జ్యోతిక ముంబై వెళ్లి పోయింది అంటూ అప్పట్లో పుకార్లు షికార్లు చేశాయి. ఎన్ని విధాలుగా జ్యోతిక, సూర్యలు ఆ వార్తలను కొట్టి పారేసినా కూడా మళ్లీ మళ్లీ అవే పుకార్లను కొందరు పని గట్టుకుని ప్రచారం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇన్నాళ్ల వైవాహిక జీవితం తర్వాత సూర్యకు దూరంగా జ్యోతిక ముంబై వెళ్లడం వెనుక ఉద్దేశం ఏంటి అంటూ లేని పోని అనుమానాలతో చాలా మంది సోషల్ మీడియాలో వీరిద్దరి గురించి విషపు ప్రచారం చేశారు. అయినా కూడా వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి, ఇద్దరు వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు, వారి సన్నిహితులు చెబుతూ వచ్చారు. ఒక్కటైన ముద్దుగుమ్మలు జ్యోతిక హిందీ సినిమాలతో



బిజీ కావడంతో తమిళనాడుకు దూరం కావాలని భావిస్తుందేమో అంటూ కొందరు కామెంట్స్ చేశారు. మొత్తానికి జ్యోతిక, సూర్య గురించి రకరకాలుగా పుకార్లను పుట్టించిన వారికి చెంప పెట్టు అన్నట్లుగా తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు ప్రత్యక్షం అయ్యాయి. ఆ ఫోటోలను జ్యోతిక సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. సూర్య, జ్యోతిక దంపతులు కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంను సందర్శించారు. అక్కడి ఆచారం మేరకు జ్యోతిక చాలా పవిత్రంగా పూజలో పాల్గొన్నారు. ఆమెను చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అయ్యారు. చీర కట్టులో ఆమె గుడిలో మహాలక్ష్మి గా కనిపించారు అంటూ పలువురు కామెంట్ చేశారు. కామాఖ్య అమ్మవారి ఆలయంలోనూ జ్యోతిక, సూర్యలు ప్రార్థనలు చేశారు. ఇద్దరు చాలా సన్నిహిత్యంగా, అన్యోన్యంగా ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జ్యోతిక ముదురు ఎరుపు రంగు చీర కట్టులో కనిపించారు. వారు చాలా ప్రశాంతంగా కనిపించడం మాత్రమే కాకుండా సంతోషంగానూ కనిపించారు. ఈ సెలబ్రెటీ కపుల్ సోషల్ మీడియాలో ఉన్న పుకార్లకు ఈ ఫోటోలతో ఫుల్ స్టాప్ పెట్టినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంఇ. ఇకపై అయినా ప్రతి ఒక్కరూ వీళ్ల గురించి తప్పుగా మాట్లాడటం మానేస్తారనే అభిప్రాయంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు హీరోయిన్‌గా వరుస సినిమాలు చేసిన జ్యోతిక మధ్యలో ఫ్యామిలీ వల్ల సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. మళ్లీ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారింది. ఇక కంగువా సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన సూర్య ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు. ప్రస్తుతం రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా రెట్రో సినిమా ఉంటుంది అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. సూర్య, జ్యోతిక విడివిడిగా నటించిన సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. ఈ సమయంలో వీరు దైవ దర్శనం చేసుకోవడంతో సినిమాల సక్సెస్ కోసం అనే ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా వీరిద్దరు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉండటం ఫ్యాన్స్‌కి ఊరటనిచ్చే అంశం. వీరిద్దరు పుకార్లకు చెక్ పెట్టే విధంగా ఒక సినిమాలో కలిసి నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. అది ఎప్పటికి సాధ్యం అవుతుందో చూడాలి.

## బల్కంపేట ఎల్లమ్మ పూజ కార్యక్రమానికి హాజరైన హిట్ చిత్రాల దర్శకేంద్రుడు వి. సముద్ర



ఉప్పల్, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): బల్కంపేట ఎల్లమ్మ పూజ కార్యక్రమానికి హాజరైన హిట్ చిత్రాల ప్రముఖ దర్శకేంద్రుడు వి. సముద్ర. ఆదివారం నారపల్లిలో నివాసం ఉంటున్న తన మిత్రుడు చంద్రకాంత్ నాయుడు ఇంటికీ వెళ్ళి సముద్ర వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. చంద్రకాంత్ నాయుడు కుటుంబ సభ్యులు ప్రముఖ సినిమా డైరెక్టర్ న సముద్ర ను శాలవతో ఘనంగా సత్కరించారు.





## రెసిల్ మేనియాలో రానా.. ఫస్ట్ ఇండియన్ యాక్టర్ గా రికార్డ్!

రెసిల్ మేనియా గురించి అందరికీ తెలిసిందే. రెజ్లింగ్ లో అదే పెద్ద ఈవెంట్ కాగా.. ఏడాదికి ఒకసారి జరుగుతోంది. ఇప్పుడు రెజిల్ మేనియా 41వ ఈవెంట్ కు టాలీవుడ్ యంగ్ హీరో కమ్ ప్రొడ్యూసర్ రానా హాజరయ్యారు. అందుకు సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలు.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతున్నాయి. అయితే రెజిల్ మేనియాలో పాల్గొన్న తొలి ఇండియన్ సినీ సెలబ్రిటీగా రానా దగ్గుబాటి ఘనత సాధించారు. లాస్ వెగాస్ లో జరిగిన రెజ్లింగ్ ఈవెంట్ లో రానా పాల్గొని.. చిచిఇ అభిమానులను ఉత్సాహపరచడమే కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షించారు. స్టైలిష్ వైట్ అండ్ బ్లాక్ ఔట్ ఫిట్ లో రానా కనిపించారు. ఈవెంట్ జరుగుతున్న సమయంలో హోస్ట్.. రానా గురించి మాట్లాడారు. రానా రెసిల్ మేనియాలో ఉన్నారు.. రానా నాయుడు నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్నారు అని హోస్ట్ తెలిపారు. అయితే రెసిల్ మేనియా 41వ ఈవెంట్ కు హాజరవ్వడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ అని రానా వెల్లడించారు. చిచిఇ మనందరి బాల్యంలో భాగమని అన్నారు. ఇప్పుడు చిచిఇని ప్రత్యక్షంగా చూడడం.. వరల్డ్ స్టేజ్ పై భారత్ కు ప్రాతినిధ్యం కల్పించడం.. అదే సమయంలో నెట్ ఫ్లిక్స్ లో చిచిఇ, రానా నాయుడు స్ట్రీమింగ్ అవ్వడం.. ఇది ఫుల్ ఫిల్ ఫీలింగ్ అని తెలిపారు రానా. అయితే టాలీవుడ్ హల్క్ కు రెజ్లింగ్ అంటే చాలా ఇష్టమట. ఇప్పటికే ఆయన పలువురు రెజ్లర్లను కూడా మీట్ అయ్యారని వినికిడి. ఆయన చివరిసారిగా హీరోగా విరాటపర్వం మూవీ చేశారు. ఆ తర్వాత లీడ్ రోల్ లో మరో సినిమాతో సందడి చేయలేదు. రీసెంట్ గా కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీ కాంత్ వేట్టయాన్ మూవీలో కనిపించారు. గత ఏడాది దసరా కానుకగా రిలీజ్ అయిన ఆ సినిమాలో తన యాక్టింగ్ తో మెప్పించారు. అయితే 41వ రెజ్లింగ్ మేనియా ఏప్రిల్ 19-20 తేదీల్లో జరిగింది. ముందు నుంచి గెస్ చేసినట్లే ఫేమస్ రెజ్లర్ జాన్ సేనా అదరగొట్టారు. కోడీ రోడ్జా పై జాన్ సేనా విజయం సాధించి 17 టైటిళ్లతో అత్యధిక సార్లు చిచిఇ వరల్డ్ టైటిల్స్ గెలిచిన రెజ్లర్ గా రికార్డ్ క్రియేట్ చేశారు. అలాంటి క్రేజీ ఈవెంట్ ను రానా ప్రత్యక్షంగా విట్నెస్ చేయడం విశేషమనే చెప్పాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell** SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**